15.10.61

ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

110186

రైతుల పాలిటి వరప్రసాదము!

వర్టింగన్ సింప్లెక్స్ మోనో బ్లాక్ పంపు సెట్టులు

పూర్తి వివరములకు

బెస్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
183/184 రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.

సంపుటి: 2 సంచిక: 14 ★ సికిందరాబాద్, 15-10-1961 ఆదివారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

నవంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కొత్త స్కేళ్లు

కరువుభత్యం బేసిక్ వేతనంలో విలీనం: గెజిటెడ్ అధికారుల జీతాల హెచ్చింపు

ఎస్. జి. ఓ. ల. అసంతృప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15

సవరించిన వేతనాల స్కేళ్ళ పట్ల ఎస్. జి. ఓ. ల సంఘాలవారు తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు.

రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, ఫెడరేషన్ ఆఫ్ యూనియన్స్, తెలంగాణా ఎస్ జి ఓ ల సంఘం, ఉపాధ్యాయులసంఘం జారీచేసిన సంయుక్త ప్రకటన ప్రభుత్వం ప్రకటించిన నూతన వేతనాల వ్యవస్థ తక్కువ జీతం తెచ్చుకొనే ఉద్యోగులకు నిరాశాకరంగా ఉన్నదని ప్రకటిస్తున్నది.

ఈ సంఘ ప్రతినిధి విలేకరులతో మాటాడుతూ జీవనవ్యయం బాగా పెరిగిపోయిన కారణంగా కరువు భత్యాన్ని హెచ్చించాలని కాము ఏంతోకాలంగా కోరుతూ వచ్చామని, ప్రభుత్వం వర్గీకరించిన కొత్తస్కేళ్ళ వల్ల ఇంతకాలంనుంచి ఆశించిన లాభాయం లభించలేదని అన్నారు. ఎదేళ్ళ సర్వీసుల ఒక నాలవతరగతి ఉద్యోగికి 8 రూపాయలజీతం పెరుగుతుంది.

అంత సర్వీసుల పెకండర్ గ్రేడు ఉపాధ్యాయునికి లోయర్ డివిజన్ గుమాస్తాకు జీతం ఐదు రూపాయలు పెరుగుతున్నది. ఇది ఎంతమేరంగా వున్నదో చెప్పనవసరం లేదు. దీనిని పరాయం అనటానికి వీలులేదు అన్నారాయన.

300 రూపాయలు, అంతకు మించిన జీతం కల పెద అధికారులకు కరువు భత్యాన్ని పూర్తిగా బేసిక్ వేతనంలో చేర్చారు. అదే చిన్న ఉద్యోగులకు నిరాకరించారని ఆ ప్రతినిధి అన్నారు. వేతనాలు హెచ్చించినట్లు అదనపు కరువు భత్యం ఇచ్చినట్లు మభ్య పెడుతున్నారు. కాని నిజానికి అటువంటి దేమీ జరగలేదు. ఇప్పుడున్న కరువు భత్యంలో నుంచే 10 రూపాయలు, 20 రూపాయలను విడదీసి దానినే కొత్త కరువు భత్యమని అంటున్నారు.

ప్రభుత్వం సంయుక్త సిబ్బంది మండలి ఏకగ్రీవ నిర్ణయాన్ని నిర్లక్ష్యం చేసి అది ఉన్నా లేని పరిస్థితి నేడు అయ్యే పరిస్థితిని సృష్టించిన దని ఆ ప్రతినిధి అన్నారు.

టీచర్లు, స్థానికసంస్థలసిబ్బందికి కూడా సౌకర్యాల వర్తింపు

ప్రభుత్వానికియేటా అదనంగా రు.2.5 కోట్లువ్యయం కాగలవని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14

రాష్ట్ర ప్రభుత్వంలోని గజిటెడ్, నాన్‌గజిటెడ్ సిబ్బంది బేసిక్ వేతనంలో కరువు భత్యాన్ని కలిపివేయడానికి రాష్ట్ర మంత్రి వర్గం నేడు నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విలేకరుల గోష్ఠిలో వెలడించారు.

ఈ విధంగా యేర్పడే కొత్త వేతనాల స్కేళ్ళు వచ్చే నవంబరు 1 వ తేదీ (ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినము వార్షికోత్సవం) నుంచి అమలులోకి వస్తాయని శ్రీ సంజీవయ్య వెల్లడించారు

ఈ విలేకరుల గోష్ఠిలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి పాయి ఆర్థిక శాఖలో వర్గీకృతోద్యోగి శ్రీ కాంతారావు గారలు గూడా యీ విలేకరుల గోష్ఠిలో పాల్గొన్నారు

రాష్ట్రంలో గజిటెడ్ సిబ్బంది వేతనాలు సవరించటం 1952 తర్వాత యిదే మొట్ట మొదటి పర్యాయమని శ్రీ సంజీవయ్య తెల్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పాయి విలేకరులతో మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ వారు గావించిన శిఫారసులలో 90 శాతం వరకు ఆమోదించటం జరిగిందన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ వారు ప్రస్తుతం ఇస్తున్న కరువుభత్యాన్ని సాంతం బేసిక్ పే లో చేర్చి, కొత్తగా కరువు భత్యం ఇవ్వాలని కోరారు.

కొత్తగా నిర్ణయించిన డియర్‌నెస్ అలవెన్సు నియమాల ప్రకారం రు. 150లు లోపు జీతం తీసుకొనే వారికి రు. 10లు; 150 నుంచి 300 లోపు జీతంవచ్చే ఉద్యోగులకు రు 20లు కరువుభత్యం యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతకు మించి జీతం పొందే వారికి కరువు భత్యం వుండదన్నారు.

జిల్లాలోని ఉద్యోగుల కంపెన్సేటరీ అలవెన్సు కూడా సవరిస్తూ వరపాలక జిల్లా పట్టణాలకు తక్కువగా వున్న ప్రదేశాలకు సవరణను వర్తింపచేశారు.

కాంపెన్సేటరీ అలవెన్సు

ఈ క్రింది విధంగా కాంపెన్సేటరీ అలవెన్సును ఇస్తారని ముఖ్యమంత్రి ప్రకటించారు.

సికిందరాబాదు, హైదరాబాద్ జంట నగరాలలో రు. 75 బేసిక్ జీతంకంటె తక్కువ వున్న వారికి రు. 6 కాంపెన్సేటరీ అలవెన్సు ఇస్తారు

రు 75 కంటె రు. 150 కంటె తక్కువ బేసిక్ జీతంవున్న వారికి రు 10 కాంపెన్సేటరీ అలవెన్సు ఇస్తారు. రు. 150 నుంచి రు. 300 వరకూ బేసిక్ జీతంవున్న వారికి రు 15 లు కాంపెన్సేటరీ అలవెన్సు లభిస్తుంది

లక్షకంటె ఎక్కువ జనాభావున్న పది పట్టణాలలోని వారికి (వీటిలో మచిలీపట్నం, కర్నూలు, నెల్లూరు లలో) ఈ క్రింది విధంగా కాంపెన్సేటరీ అలవెన్సు ఇస్తారు. రు 75 కంటె తక్కువ బేసిక్ జీతం వున్న వారికి రు 6; రు. 75 నుంచి రు. 150 వరకూ బేసిక్ జీతం వచ్చుకుంటున్న వారికి రు 8; రు 100 నుంచి రు 150 బేసిక్ జీతం వున్నవారికి రు 10 బేసిక్ జీతం వున్న వారికి రు 12 గుంటూరు, విశాఖపట్నం కాకినాడ, రాజమండ్రి వరంగల్, విజయవాడ పట్టణాలలోని ఉద్యోగులకు కూడా పైకంపెన్సేటరీ అలవెన్సు లభిస్తుంది.

లక్షకంటె తక్కువ జనాభా వున్న అంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ఉద్యోగులకు ఈ క్రింది విధంగా కాంపెన్సేటరీ అలవెన్సు ఇస్తారు.

రు 100 కంటె తక్కువ బేసిక్ జీతంవున్న వారికి రు. 8, రు 100 నుంచి రు. 200 వరకూ బేసిక్ జీతంవున్న వారికి రు 5 ఇస్తారు. 6 పించను మీద ఇచ్చే కరువు భత్యం రు. 6 కు రుకు. 10లు ప్రభుత్వం పెంచాలి రు. 7, రు 9 కరువు భత్యం పొందుతున్న తెలంగాణా ప్రాంతంలోని పెనన్‌లకు కూడా ఇదేముందు నుంచి రు 10 కరువు భత్యం లభిస్తుంది

ఎస్. జి.ఓ.ల వేతనాలు

అన్నిటికంటె తక్కువైన రు 26.1.40 స్కేలును రు 50-1-70 స్కేలుగా సవరించారు.

రు 26.1.45 స్కేలును పొందుతున్న డిపోదారు, పారిసి గారులకు ఇవ్వబడు రు 50 1-70 స్కేలు లభిస్తుంది

రు 80 2.50 స్కేలులో ఉన్న అట్టిండెంటరుకు 60 1 70 2.80 స్కేలు లభిస్తుంది వస్తుతం 80-2-90 స్కేలులో వున్నవారికి 55 1.60 2 90 స్కేలు లభిస్తుంది

ఇతర ఉద్యోగులకు 40.1.2.60 స్కేలులో వారికి ఇప్పుడు 70 2 100 స్కేలు రు 41 2 61 3 85 స్కేలులో ఉన్న వారికి రు. 70.2 90 3 120 స్కేలులు రు 50 2 64.3.85 స్కేలులో వారికి 80 2 90.3-120 స్కేలు, రు 50 3.92 4 100 స్కేలులో వారికి 80 4.100.5-135 స్కేలు, రు 50 - 3 - 92 - 4 120 స్కేలులో వారికి రు 80 4-100 5 145 స్కేలు, రు 62 3 92 4-100 స్కేలు ఉన్నవారికి రు 100 4-120

(తొలగా పేజీలో)

దక్షిణ రాష్ట్రాలలో కెల్లా ఉత్తమమైన ఇన్‌క్రిమెంట్ రేట్లు

శ్రీ ఎం. పి పాయ్ వ్యాఖ్య

హైదరాబాద్ అక్టోబరు 14

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగులకు వివిధ స్కేళ్లలో ఇస్తున్న ఇంక్రిమెంట్ రేటు మద్రాసు మైసూర్ కేరళ రాష్ట్రాలకన్న బాగుగా ఉన్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి పాయి నేడు అన్నారు

కరువు భత్యాన్ని బేసిక్ వేతనంలో కలపటానికి గజిటెడ్ అధికార్ల వేతనాలను సవరించటానికి రాష్ట్రమంత్రి వర్గం గైకొన్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ పాయ్ పై విధంగా అన్నారు

ప్రతి ఉద్యోగి స్కేలులో గరిష్ఠ మొత్తాన్ని క్రమగతిని పొందేవిధంగా ఇన్‌క్రిమెంటు సీటులను 10 నుంచి 18 మాత్రమే ఉండేటట్లు తగించటం జరిగినదని దీనివల్ల ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు అయన లాభం పొందుతాడని శ్రీ పాయ్ అన్నారు.

జీతాలలో ఈ సవరింపులవల్ల వచ్చే సంవత్సరంనుంచి ప్రభుత్వానికి యేటా అయ్యే రు 2.25 కోట్లవ్యయం లోనుంచి 20 లక్షల రూపాయలు రాష్ట్రంలోవున్న సుమారు 6 వేల మంది గెజిటెడ్ అధికారులకు రు 25 లక్షలు సుమారు 25 వేల వరకు ఉన్న పెన్షనుదారులకు, 197 కోట్ల రూపాయలు సుమారు మూడు లక్షలవరకు ఉన్న ఎస్. జి. ఓ. లకు, లక్షరూపాయలు స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాల సిబ్బందికి లభిస్తాయి

మన్మాడ్ లైనుపై నేరుగారాకపోకలు ప్రారంభం

హైదరాబాదు అక్టోబర్ 14

సికిందరాబాద్ మన్మాడ్ మీటర్ గేజ్ సెక్షన్ రైళ్ళు పరస్పరం రాకపోకలు నేటినుంచి ఇక్కడి రైల్వే డివిజనల్ హెడ్‌క్వార్టర్‌వారు ప్రకటించారు పూర్వానదిపై వంతెన పడిపోయినందున రసలేనులో పరస్పర ప్రయాణాలకు ఆటంకం ఏర్పడినది.

అసెంబ్లీ కౌన్సిల్‌సభ సమావేశాలు

హైదరాబాదు, అక్టోబరు 14

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సమావేశాలు నవంబర్ 28 నుంచి శాసన మండలి సమావేశాలు నవంబర్ 29 నుంచి జరుగుతాయి.

విదేశ పర్యటనకు రాధాకృష్ణ ప్రయాణం

న్యూఢిల్లీ అక్టోబరు 14

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ హంగేరి నెదర్లాండ్ పశ్చిమ జర్మనీలలో 11 రోజులపాటు అధికారిక మన్నాడ్వాన పర్యటన జరపటానికి గాను ఈ రోజు సాయంకాలం ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు.

ఆయన ఐ ఎ ఎఫ్ విమానంలో బొంబాయి వెళ్ళారు అక్కడినుంచి ఏయిర్‌ఇండియా విమానంలో కైరో ఏథెన్స్‌ల మీదుగా బుడాపెస్టు వెడతారు

విమానాశ్రయంలో రాష్ట్రపతి రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి రక్షణ మంత్రి (సాయుధ బలాల అధిపతులు, రాయబారులు, సాయుధ బలాల అధిపతులు ఉన్నతాధికారులు వీడ్కోలు నిచ్చారు.

పశ్చిమ జర్మనీలో ఇతర కార్యక్రమాలలో పాల్గొనటమే గాక రాధాకృష్ణ జర్మన్ పార్లమెంట్ సంయుక్త సమావేశం ఇచ్చిన శాంతి బహుమతిని స్వీకరిస్తారు

అక్టోబరు 25 న ఆయన తిరిగి న్యూఢిల్లీ చేరుకుంటారు

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం సమస్య:

రాజీ ప్రతిపాదనకు మెజారిటీ తిరస్కృతి

దరఖాస్తులపై ప్రదేశ్ ఎన్నికల సంఘం పరిశీలను వాయిదాపడే సూచనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 14

అభ్యర్థుల జాబితా విషయంలో ఏకగ్రీవ నిర్ణయాన్ని గైకొనటానికి వీలుగా ఇప్పుడు ఏర్పడ్డ విభేదాలను వీలైనంత త్వరగా పరిష్కరించేయటానికి చేసిన రాజీ ప్రతిపాదన కూడా అధిక సంఖ్యాక సభ్యులకు అంగీకార యోగ్యంకాక పోవటంతో ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో మూడు రోజులుగా ఏర్పడి ఉన్న ప్రతిష్టంభన యథాతథంగా ఉన్నది.

నియోజక వర్గాల వారీగా దరఖాస్తులను పరిశీలించి నిర్ణయాలు గైకొనాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తదితరులు సభ్యుల సహకారంతో ఏర్పడ్డ పరిషత్ నుంచి బయట పడటానికాను నేడు సాయంకాలం ఎన్నికల సంఘం సమావేశం జరిపి పర్యవసానాన్ని పత్రికా సంఘం వారు సి రాజీ ప్రతిపాదనను వేరే పత్రికలు తెలుసున్నది

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలో పట్టుకలిగిన వ్యక్తులు అన్నిటికీ శ్రీ మల్లిఖార్జున విశ్వనాథ అళ్ళ, ఎల్ జాబితాను రేపు వెలువరించగలుగుతామని లోగడ అన్నారాయన వ్యక్తపరచి ఉన్నారు. అయితే పట్టులు అవలంబిస్తున్న వైఖరిని బట్టి చూస్తే వర్గాజాబితా కాదు సరికదా ఒక భాగమైనా ప్రచురించటానికి వీలుకలగక పోవచ్చునని తోస్తున్నది పరిశీలనా సంఘం పేర్కొనిన పేరలో నుంచి 60 పేరు విషయంలో మార్పులు అభిప్రాయం వాదిస్తున్న పక్షాలు ఇతర పేర్ల పట్టు కూడా అంతిమంగా అంగీకారాన్ని వ్యక్తపరచలేదు ఈ పరిస్థితిలో ఎన్నికల సంఘం చర్చలను వాయిదా వేసే అవకాశ కూడా లేకపోలేదు

ఈ వ్యవహారంలో శ్రీ అలూరి సత్యనారాయణరావు పరిశీలన ముందు తమ వివరాలు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తదితరులు సభ్యుల సహకారంతో ఏర్పడ్డ పరిషత్ నుంచి బయట పడటానికాను నేడు సాయంకాలం ఎన్నికల సంఘం సమావేశం జరిపి పర్యవసానాన్ని పత్రికా సంఘం వారు సి రాజీ ప్రతిపాదనను వేరే పత్రికలు తెలుసున్నది

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలో పట్టుకలిగిన వ్యక్తి అన్నిటికీ శ్రీ మల్లిఖార్జున విశ్వనాథ అళ్ళ, ఎల్ జాబితాను రేపు వెలువరించగలుగుతామని లోగడ అన్నారాయన వ్యక్తపరచి ఉన్నారు. అయితే పట్టులు అవలంబిస్తున్న వైఖరిని బట్టి చూస్తే వర్గాజాబితా కాదు సరికదా ఒక భాగమైనా ప్రచురించటానికి వీలుకలగక పోవచ్చునని తోస్తున్నది పరిశీలనా సంఘం పేర్కొనిన పేరలో నుంచి 60 పేరు విషయంలో మార్పులు అభిప్రాయం వాదిస్తున్న పక్షాలు ఇతర పేర్ల పట్టు కూడా అంతిమంగా అంగీకారాన్ని వ్యక్తపరచలేదు ఈ పరిస్థితిలో ఎన్నికల సంఘం చర్చలను వాయిదా వేసే అవకాశ కూడా లేకపోలేదు

ఈ వ్యవహారంలో శ్రీ అలూరి సత్యనారాయణరావు పరిశీలన ముందు

(పేజీ 5 లో)

కొట్టాటలో ముగురి మరణం

నంజాబ్ గ్రామంలో సంఘటన

జాన్సార్ అక్టోబర్ 14

అక్కడికి 40 మైళ్ళ దూరంలో బోహారా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న నవాసీ గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్టాటలో ముగురు అక్కడికక్కడే మరణించారు. ఇరువురు మందికిపైగా గాయపడ్డారు

ఈ కొట్టాటలో బల్లెములు, గండ్రగొడళ్లు లాఠీలు విచ్చలవిడిగా ఉపయోగించినట్లు తెలుసున్నది గాయపడవారిని ఆస్పత్రిలో చేర్చారు

అదు వర్గాల నుంచి 16 మంది భాధ్యుల పేరిట పోలీసు కేసు నమోదు చేసారు

కేంద్ర మిశ్రమ మంత్రి వర్గం

వచ్చే ఉపసెంబి ఎన్నికలవరకు కొనసాగుతుందట

న్యూఢిల్లీ అక్టోబర్ 14

కేంద్రంలో కాంగ్రెస్‌లో పి ఎస్. పి మిశ్రమ మంత్రి వర్గం మరి మూడేళ్ల తర్వాత రాష్ట్ర అసెంబ్లీకి జరిగే పార్లమెంటు ఎన్నికల వరకు అధికారంలో కొనసాగుతుందని పేటి ఉదయం జరిగిన మంత్రి వర్గ సమావేశం అనంతరం ముఖ్య మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఉప ప్రధాన మంత్రి శ్రీ అశోక్ మెహతా ప్రకటించారు.

మంత్రివర్గం మరుసటి సమావేశం

హైదరాబాదు అక్టోబరు 14

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఎదు సటి సమావేశం నవంబర్ 8వ తేదీ ఉదయం 9 గంటలకు జరగనున్నది

మయి వెనుక గొయ్యి గా ఉన్నదని తెలుసున్నది నిధిపత్ సింగ్ సిపాయిలను యథాతథంగా అమోదించాలన్న తమ ఏకైకరిని అయిన మార్పు కోటానికి వీలులేదు. అదేసమయంలో తమ ఎన్నికాత్మక సహచరులతో తగు తెంపులు కూడా చేసుకోలేదు.

రద్దయిన మునసబు కోర్టు పునరుద్ధరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

మచిలీపట్నం అక్టోబర్ 14

సెప్టెంబరు 30 న ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పు రద్దు చేయబడిన అవనిగడ్డలోని మునసబుకోర్టును; పునరుద్ధరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారివద్దనుంచి యీనెల 11న కృష్ణా జిల్లా జడ్జి గారికి పత్రాలు వచ్చినవి.

హైకోర్టు తత్వ ప్రకారం అక్కడ కోరుకుడాబాడి అక్కడి ప్రాంతపు కోరు వని స్థావిక (పిన్నవలి మునసబు కోరుకు అప్పగించడమింది అనగడలో కోరు రద్దు జేయబడి వరకు వని చేసున్న మునసబుగారు కూడా శ్రీ కాకుళం జిల్లాలోని పార్వతీపురంకు బదిలీచేయబడ్డారు వారు అక్కడకు వెళ్ళడం జరిగింది అవనిగడ్డ కోరుకు తగినంత పనిలేకపోవటవలన్ హైకోర్టు వారు దానిని రద్దుచేసినట్లు తెలుసున్నది

ఈ పరిస్థితులలో, కృష్ణా జిల్లా పద ప్రభుత్వమునుండి సవరణ కొరకు ఎదురుచూస్తున్నట్లు తెలుసున్నది

ఈ కొత్త పరిణామ ప్రకారంమరలా అరుగుకుండా నానికి న్యాయవాదులు కొందరు హైకోర్టులో రిట్ అప్పీలు వేయబడ్డట్లు కూడా తెలుస్తున్నది.

ప్రధాని కారుక్రింద పడి ఆత్మహత్యా ప్రయత్నం

అలహాబాదు అక్టోబరు 14

(ప్రధాని నెహ్రూ) అలహాబాదు విమానాశ్రయం నుండి కారులో ఆనందభవనం చేరుకుండగా దారిలో అయనకాబోర్డుగా పడుకున్న ఒక యువకుని పోలీసులు బలవంతంగా వ్యక్తుల కాగా నిర్బంధంలో ఉంచారు.

ఆనాడ్ అహమ్మద్ అని పేరు గల ఆ యువకుడు ఉద్యోగం లభించకపోవడంవలన బ్రతుకు మీద విరక్తి పొందటంతో ఆత్మహత్య చేసుకోవడం ఉద్దేశంతో ఈ పని చేసినట్లు తెలియచేస్తున్నాడు.

నగరంలో నేరాల సంఖ్య తగ్గుదల

నగర పోలీసు కమిషనర్ ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 14

అన్నిరకాల నేరాలు అంటువగరాలలో తగుముఖం పట్టాయని నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్ పి నట్టూర్ పత్రికా విలేకరులకు తెలియజేశారు

1959 లో జనవరి-సెప్టెంబర్ నెలల మధ్య నమోదయిన నేరాల సంఖ్య 2.617 అని 1960 లో అదే కాలంలో నమోదయిన నేరాల సంఖ్య 2.585 అని శ్రీ నట్టూర్ వివరించారు.

1961 లో జనవరి-సెప్టెంబర్ నెలల మధ్య నమోదయిన నేరాల సంఖ్య 1.640 మాత్రమే నని ఆయన అన్నారు. కనుగొన్న నేరాల సంఖ్య పెరిగిందన్నారు. (62.5 శాతం) దాదాపుగా గస్తీలు సంఘవిద్రోహకుల నేట పాగుతున్నాయన్నారు.

వాగపూర్, అక్టోబర్ 14

పార్టీ రహిత ప్రభుత్వ స్థాపనోద్యమ ప్రచారార్థ పేట్రాగ్రామనుంచి కిల్లికి పాదయాత్ర చేస్తున్న శ్రీ గోరా బృందం నేడు ఆక్కడికి చేరినది.

నేరాల పరిశోధనకు శునకపటం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 14

నేరాల పరిశోధనలో ఉపయోగించుకొనే నిమిత్తం పోలీసు కుక్కల దళాన్ని ఏర్పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది పథకాన్ని మంజూరు చేసింది కూడా మద్రాసు నుంచి రెండు కుక్కలను రాష్ట్ర ప్రభుత్వం తెప్పించింది ఈ కుక్కలకు మద్రాసు పోలీసువారు తర్ఫీదు ఇస్తున్నారు వాటిగు నెలలలో అవి ఆంధ్ర పోలీసు శాఖలో పనిచేయడం ప్రారంభిస్తాయి

యు.పి.లో ప్రశాంతత

లక్నో అక్టోబర్ 14

ఉత్తర ప్రదేశ్ హోంమంత్రి చరణ్‌సింగ్ నేడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రమంతటా పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని అన్నారు.

ఉత్తరాది విశ్వవిద్యాలయాలలో దక్షిణాది భాషల బోధన

శ్రీనగర్ అక్టోబర్ 14

ఉత్తర భారత విశ్వవిద్యాలయాలలో దక్షిణ భాషా శాఖలు నెలకొల్పడానికి సత్వర చర్యలు అవసరమని అక్కడ జరుగుతున్న అఖిల భారత ప్రాచ్య భాషా సంస్థ 21 వ మహాసభలను అధ్యక్షత వహిస్తూ శ్రీ రామనన్ తెలిపారు

విదేశీ పర్యటనలన్నా విజ్ఞాన యాత్రలన్నా పాల్గొన దేశాలు తిరిగి రావడమే నని భావం మనలో నివసిస్తూంది దీనిని నివారించటం అని మద్రాసు విశ్వవిద్యాలయ సంస్కృత భాషా శాఖాధిపతి శ్రీ రామనన్ హెచ్చరించారు.

ప్రస్తుతం డాక్టరేట్ డిగ్రీలు కోసం జరుగుతున్న పరిశోధనలు నిష్ప్రయోజనమైనవి వ్రాస్తూ ఆయన బాలా విరాళము వెలిబుచ్చారు మామూలు పరిశోధనగా కూడా భావించడానికి వీలులేని గ్రంథాలను వ్యాపారధోరణితో డాక్టరేట్ ఇచ్చే నితి నిర్ధారించిందని విచారం వెలిబుచ్చారు

ఈ మహాసభలను సవర్-ఇ రియా నక్షత్రసింగ్ ప్రారంభించారు.

దేశదేశాల నుండి మమారు 9 వందల మంది ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు

ఇంకా అజ్ఞాతంగా ఉండిపోయిన భారతీయ భాషా సంపదను అన్వేషించడానికి ప్రాచ్య, పాశ్చాత్య దేశాలలోని పురాతన గ్రంథాల పరిశీలన అవసరమన్నారు

కొన్ని తమిళ గ్రంథాలు దూస్తూంటే వీటి శాఖలు సంస్కృత మూలాలు కంటే అవే ప్రాచీన వనుకి ఉన్నాయన్నారు.

రాజమండ్రి కాగితం మిల్లు, గూడూరు పింగాణీ ఫ్యాక్టరీ

పారిశ్రామికవేత్తల సమావేశం

అప్పగించడానికి నిర్ణయం

హైదరాబాదు, అక్టోబర్ 15

తన ఆధీనంలోవున్న రాజమండ్రిలోని పేపర్ మిల్లును గూడూరులోని పింగాణీ గాజు ఫ్యాక్టరీలను పారిశ్రామికాభివృద్ధి సంస్థకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది నేడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

పంచాంగం

ఆదివారం

15 అక్టోబరు 1961

శ్రీప్లవ సం॥ ఆశ్వయుజ పక్షే రాత్రి 12-16 వరకు మూల తెల వారుజామున 4 38 వరకు తిరిగి పగలు 12-58 మొదలు 2-27 వరకు వర్జ్యం రాత్రి 8-4 మొదలు 4 88 వరకు.

వ్యాపారస్తులకు-మార్కెట్టు బందు రైతులకు - భూములకు ఎరువులు తోలుటకు కోతలకు, పశువులు కొనుటకు, బావులు త్రవ్వుటకు అనుకూలము.

మంచిచెడలు, వయాణాలకు, అగ్రిమెంటుకు డబ్బు ఇచ్చి పుచ్చుకోడాలకు నూతనవనులు ప్రారంభించుటకు శుభ కార్య నిరయాలకు పోటి ఆటలకు, వినోద బాలక్రీడలకు మంచిది అల్పులతో తగాయిదాలు రావచ్చు

అదృష్ట సంఖ్యలు 6-9-0

ఆంధ్రభూమి

ఆదివారం 15 అక్టోబరు, 1961

కారణాలు: ఫలితాలు

ఫలితాలను కారణాలుగా, కారణాలను ఫలితాలుగా మేధావులు సైతం అప్పుడప్పుడు అపార్థం చేసుకుంటూంటారు. లేదా పరిగణం చేసుకుని కూడా ఉద్దేశపూర్వకంగా కార్యకారణాలను మార్చి ప్రజలకు వివరించడానికి ప్రయత్నిస్తూంటారు. రుగ్మతవల్ల అన్న హితవు ఉండదు. ఇక్కడ రుగ్మత కారణం' ఆహారవిముఖత ఫలితం. కాని - అన్న హితవు లేక పోవడం వల్లనే రోగం వచ్చిందంటే ? రుగ్మత సంగతి అటుంచి, ముందు అన్నహితవు తెచ్చుకోమని వైద్యుడు రోగికి సలహా యిస్తే ?

కార్య కారణాలను విపరీతంచేయడం రాజకీయ వాదులకు వెన్నతోపెట్టిన విద్య. ఇటవలనే ఉత్తరప్రదేశ్‌లో ఫిరాయింపులు చెలరేగి సంఘర్షణలు జరిగాయి. విచారకరమే కాని, వాటి నూతగా దొవి, కేంద్రమంత్రులనుండి వీధిలాంతరు రాజకీయవేత్త వరకూ అందరూ ధర్మబోధకు దిగి, ఐకమత్యాన్ని అలవరచుకోవలసిందనీ, ప్రేమభావం పెంచుకోమనీ, ఏకధారగా ఉపన్యాసాలిస్తూంటే, వారు కొంచెం ఆత్మపరీక్ష చేసుకోరేమా అని ఆశ్చర్యంతో కూడిన దిగులు వేస్తుంది.

ఎంచేతంటే - దేశంలో విచ్ఛిన్నకరశక్తులు పెరగడమనేది ఒక ఫలితం దానికి కారణాలు వేరే ఉన్నాయి ఫలితాలు పోవాలంటే ముందు కారణాలను నిర్మూలించాలి "యథారాజా తథా ప్రజా" అనే నానుడి రాజరికానికేగాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు కూడా వర్తిస్తుంది. పాలకవర్గం కొన్ని సూత్రాలకు కట్టుబడి తమ మాటకూ చేతకూ మధ్య వ్యత్యాసం లేకండా నడిస్తే ప్రజలకూ అభయం ఉంటుంది కలించే అదర్శాలను తామె గాలికి వదలి స్వప్రయోజనాలను కూడ గటుకుని సంచరిస్తే ప్రజలలో విశ్వాసం సడలుతుంది. సడలినవాడు పతనంపట భయం పుడుతుంది భయపడ్డ మానవుడు తన చుట్టు ఎక్కువవారిని కాపలించుకుంటాడు తన బంధువులు, తన కులం, తన మతం, ఆ వేళ రణ్యం అనుకుంటాడు వాటినే గట్టిగా పట్టుకుంటాడు పదిలితే జీవితం ఏమికానున్నదో అని భయం. భయంలోంచి విద్వేషం పుడుతుంది అందులోంచి చీలికలు చీలికల లోంచి-నేటి సమాజంలోని రుగతలు.

పధ్నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన తరవాత నేటి సమాజంలో మానవుడు మానవుడుగా జీవించడానికి హామీలేకుండా పోయింది. పాలకవర్గాన్నీ, రాజకీయాల సంరంభాన్నీ, ప్రభుత్వ విధానాలనూ చూస్తూంటే కనిబడే దృశ్యమేమిటి ? కేంద్ర ప్రభుత్వంలో కూర్చున్నా మంత్రులు తమతమ శాఖల్లో ఉద్యోగాలను తమ రాష్ట్రంవారు, తమ తెగవారు, తమ కులంవారు, వారితో నింపుతారు అందరిదీ అదే విధానం. అర్హతలకు విలువలేదు ఆశ్రితానికే ప్రాధాన్యం ఉద్యోగాలలో ప్రతిభను పరాభవించి కులానికే పటాభిషేకం చేస్తారు.

"ఈ దేశం నాది యీ ప్రజలు నావారు" అనే భావం పొరపాటునకూడా మనిషి హృదయంలో జనింపకుండా చెయ్యవలసిన కట్టుదిటాలన్నీ పాలకవర్గం చేసింది. ఆపైన "ఐకమత్యం అలవరచుకోండి!" అంటూ వ్యాపోధిస్తున్నది దేశానికి మార్గదర్శి కావలసిన పాలకవర్గం, ఎన్నికలలో టికెటు పంచిపెడుతున్న విధానం ఎన్ని పోకడలు పోతున్నదో అనుదినం వార్తలు చదువుతూనే ఉన్నాము

హరిజనులకు కొంతశాతం, గిరిజనులకు కొంత శాతం, స్త్రీలకు కొంత శాతం, మా కులం వారికి కొన్ని, మీ కులంవారికి కొన్ని మన పార్శ్వర్తి మురావారికినున్నా, ముసిముసులూ, క్రైస్తవులూ రాయబారం వచ్చారు వారికెన్నియిద్దాం ?మురాతగాయి దాలుతెగడంలేదురెండులిసులు తయారుచేసి ఢిల్లీ వెళ్ళదాం. అక్కడ మొర్రార్జిని మీరు పట్టుకోండి, దేవరను మేము మొహమాట పెడతాము, స్త్రీలు ఎలాగా ఇందిరాగాంధీ వద్దకు రాయబారం వెళతారు-అదీధోరణి.ఇందిరాగాంధి ఒక్క స్త్రీలకే ప్రాతినిధ్యం వహిస్తే - హరిజనులంతా ఒక్క జగజీవన్‌రామ్ దగ్గరికే వెళితే-ఇక మొత్తం జాతికి నాయకుడెవరు, అందరూ ప్రజలకూ ప్రాతినిధ్యం వహించే అభ్యర్థులెవరు ?

ఈ విధంగా బాగించగా భాగించగా-శేషంగా మిగిలిన "భారతీయులు" ఏరి ? ఐకమత్యం అలవరచుకొమని ఎవరు ఎవరికి చెపుతున్నారు? భారతీయులు భారతీయులకు చెప్పుకోవలసిన అవసరం ఎందువల వచ్చింది? ఇంగంధులో క్యాధలిక్కులూ, ప్రొటెస్టెంటులూ అలా చెప్పుకోరు అందరూ బ్రిటిష్‌వారి దనే అనుకుని ప్రవర్తిస్తారు అమెరికాలో ప్రెస్బిటీరియన్లూ సెవెంత్ డే యాడాంటిస్టులూతన్నుకోరు.అందరూ అమెరికనులే వారికి ఉద్యోగాలలోనూ, రాజకీయాలలోనూ "వోటాలు లేవు."అమెరికా శాసన సభలో ఒక భారతీయశాస్త్రమతస్థుడు కూడా ఉన్నాడు

మనలోఐకమత్యంఎందుకు చెడుతున్నది ? పాలకవరం ఆత్మశోధన చేసుకుని, ఫలితాలను చూసి ఆగ్రహించక సమస్యా ప్రబోధాలు విరమించి వచ్చిన్నతకు దారితీసిన కారణాలు నిర్మూలించడం అవసరం మార్పు అనేది ముందు వారిలో రావాలి, తరువాత దేశంలో దానంతటదే వస్తుంది.

లక్నోలో సభపతుల సమావేశం

లక్నో అక్టోబరు 14

ఇక్కడ అక్టోబరు 29 నుంచి 29 వరకు జరుగనున్న సభాపతుల సమావేశంలో రాష్ట్ర సమావేశంలో రాష్ట్రశాసన సభల్లిలా పనిచేయ్యలనే విషయంపైని ప్రశ్నలు చర్చిస్తారు

అన్ని రాష్ట్రాలో శాసన సభాపతులు తమతమ రాష్ట్రాలో శాసన సభలిలా పనిచేస్తున్నాయో చెబుతారు లోకసభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహిస్తారు

నాజీబాధితులకు ఆర్థిక సహాయం

లండన్ అక్టోబరు 14

ఆస్ట్రియాలో నాజి హింసలకు గురియైన వ్యక్తులకు సహాయం చేసేందుకు ఆస్ట్రియా ప్రభుత్వం 6 000 000 పౌండ్ల నిధిని ఏర్పాటుచేసింది.

అమెరికాలో కోరాడ ఇందిరాణి నాట్యప్రదర్శనలు

ఫ్రెడరిక్స్‌బర్గ్, అక్టోబరు 14

అమెరికా దక్షిణ రాష్ట్రాలలో భారతీయ సాంస్కృతిక బృందం శ్రీమతి ఇందిరాణి రహ్మాన్ నాయకత్వాన కూచిపూడి నాట్యప్రదర్శనలిస్తూ పర్యటిస్తున్నారు

కరోలైనా, వర్జినియా రాష్ట్రములలో వీరి ప్రదర్శనలు జరిగాయి

కొరోలైన్ రాష్ట్ర విద్యా మంత్రి వాల్టర్‌చర్చ్ అధ్యక్షతను కరోలైనా విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో కోరాడ ఇందిరాణి బృందంవారి ప్రదర్శన జరిగింది

శ్రీ రిచర్ ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతిని అవగాహన చేసుకోటానికి యీ ప్రదర్శన లింతయో ఉపయోగకర మన్నారు

శ్రీమతి ఇందిరాణి 'మండూకశబ' ప్రదర్శన ప్రేక్షకులను తన్మయులను చేసింది బాలగోపాల నృత్యతరంగము ప్రేక్షకుల మన్ననలను పొందింది

బాలకృష్ణుని బాల్య క్రీడలు, కతెర అడకతెర మటనృత్యములు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి.

శ్రీ కోరాడ ప్రళయతాండవ నృత్యం దశావతార నృత్యము ప్రేక్షకులను ఉరూత లూగించాయి

వర్జినియా రాష్ట్ర ముఖ్యనగర మైన రిచ్‌మండ్‌లో మేయరు శ్రీ హెనినికల్సన్ యీ బృందానికి స్వాగతమిచ్చారు.

ఇక్కడి నుంచి వారు చికాగో బయలుదేరి వెళ్ళారు.

యెమన్ అధిపతి ఇమాం రాజ్య పరిత్యాగం

రాజధానీ నగరమైన సనా నుంచి ధృవపడని వార్తలు

ఏడెన్ అక్టోబరు 14

యెమన్ అధిపతి ఇమాం (రాజు) తన జ్యేష్ఠ పుత్రుడైన యువరాజు అల్బాదమహ్మద్‌కు పటాభిషేకంచేసి తను రాజ్యాన్ని పరిత్యజించాడు

రాత్రి యెమన్ నుంచి ప్రసారం చేసినవారలలో యీ విషయాన్ని ప్రస్తావించలేదు

ఇదిలా ఉండగా యెమన్ రాజధాని అయిన సనా నుంచి ఇమాం జ్యేష్ఠ పుత్రుడైన ఇమాం అహ్మద్‌పేర్ ఇల్ ఇస్లామ్ పటాభిషేకానికి ఇమాం స్వయంగా అధ్యక్షత వహించి జరిపించ గలడని ప్రసారం చేసింది

అందువల్ల ఏడెన్‌వార్తలపై బిరట్ పరిశీలకులకు అపనమ్మకం కలిగింది.

ఇమాం స్వయంగా సనా రేడియో ద్వారా తనరాజ్య త్యాగంచేస్తున్నట్టు తన జ్యేష్ఠ పుత్రుడైన ఫేస్ మహమ్మద్ అల్బాద్‌ను రాజుగా అంగీకరించమని ప్రజలకు విజ్ఞప్తి చేసినట్టు ఏడెన్ వార్తలవల్ల తెలుస్తున్నది

కైరో రేడియో యీ వార్త నిరాధారమైనదని ప్రసారం చేసింది

కొన్ని వార్తా సంస్థలు యీవార్తను ప్రసారం చేశాయని అరేడియో అన్నది

ఇదంతా ఇలా ఉండగా యెమెన్ యువరాజు రోమ్‌కు వైద్య, పరీక్షకోసంవచ్చారు ఈ వార్తలన్నీ నిరాధారమైనవని ఆయన ప్రతినిధి ఒకరన్నారు

యెమెన్ రాయబార కార్యాలయం లోకూడా యీ వార్తలను ధృవపరచలేదు.

యు. పి. పోలీసుకు రాష్ట్రపతి పతకం

న్యూఢిల్లి, అక్టోబరు 14

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టరు శ్రీ ఆనందప్రకాష్ గార్ వ్యక్తిగత ప్రమాదాన్ని సైతం లక్ష్యపెటక విధిబాధ్యతల నిర్వహణలో ధైర్యసాహసాలను సమయస్ఫూర్తిని ప్రదర్శించినందుకు రాష్ట్రపతి పోలీసు పతకం ఆయనకు బహూకరించ బడింది

1959 జనవరి 8 వ తేదీన మణిపుర జిల్లాలోని బేనార పోలీసు సెక్షనుకు చెందిన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆనందప్రకాష్ గారి లోగడ రెండుసార్లు బందిపోటు చేసి తప్పించుకు తిరుగుతున్న లాల్‌మన్ అన్న వ్యక్తిన్యగ్రామంలో ఉన్నట్లు అచూకీ తెసి ఒక పోలీసు బృందంతో వెళ్ళి అర్ధరాత్రి ఆయన ఇంటికి ముట్టడివేయగా బందిపోటు దొంగలు దొడ్డిగుమ్మం నుంచి కాల్పులు జరుపుతూ పారిపోడానికి ప్రయత్నించారని ఈ సబ్‌ఇన్స్పెక్టరు తరిగి పోలీసు కాల్పులు జరపవారని లాల్‌మన్ సబ్‌ఇన్స్పెక్టరు మీదకు గురిపెటి కాల్పగా అది తప్పిపోవడం, సబ్‌ఇన్స్పెక్టరు ఆయన్ను పటుకోవడం జరిగినదని ప్రశంసా పత్రంలో తెలియచేశారు

పెన్సిళ్ళు నమిలరాదు

లండన్ అక్టోబరు 14

పెన్సిళ్ళు నమిలే పిలల శరీరంలో విషం ప్రవేశించే ప్రమాదం గలదని లండన్ కొంటి కాన్సిలర్ శాస్త్ర విషయాల సలహాదారుడు డాక్టర్ ఎస్ బి బరస్ అంటున్నారు

బరౌండీ ప్రధానిహత్య

ఉసుంబూరా అక్టోబరు 14

తూర్పుఆఫ్రికాలో బెలియం ధర్మకర్తృత్వం కిందవున్న రువాండ ఉరుండీలో అంతర్భాగంగావున్న బరౌండీ ప్రధాని ప్రిన్స్ లూయీ ర్వాగాబోరేను గత రాత్రి యెవరోగుర్తు తెలియనివక్తి హత్యగావించారు

మంత్రులతో కలసి, ఒక హోటల్‌లో విందారగిస్తుండగా, యెవరో గురుతెలియనివ్యక్తి ప్రవేశించి ప్రధానిని తుపాకితో కాల్చివేసి, పారిపోయాడు

వాడరేవు అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం చర్య

హైదరాబాదు అక్టోబర్ 14

గుంటూరు జిల్లాలోని వాడరేవును కోస్తా వ్యాపారము సాగించేందుకను గుణ్యమైన చిన్న రేవుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూనుకున్నాయి

వాడరేవు అభివృద్ధి మండలివారు అక్కడ పరుకుల, ఎగుమతి దిగుమతులకు వీలుగా ఫ్లాట్ ఫారం నిర్మించాలంటూ యింకా మరికొన్ని వసతులు కలగజేయవలసిన నూతన్నగావించారు ఈ విషయమై మరికొన్ని సాంకేతిక వివరాలు (సముద్రం అటు, పోటుకు సంబంధించినవి) కావాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరింది.

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి

హైదరాబాదు, అక్టోబరు 14

గత సెప్టెంబరు మాసంలో సింగరేణి గనులలో 2 49 195 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. గత సంవత్సరం ఇంతకాలానికే 2 04 813 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది

ఈ సంవత్సరం సెప్టెంబర్‌వరకూ ఈ గనులలో 20 40 023 టన్నులు ఉత్పత్తి అయింది

పోలెండు అధ్యక్షునికి ఉపరాష్ట్రపతి వీడ్కోలు

న్యూఢిల్లి అక్టోబరు 14

పోలెండు అధ్యక్షులు తమ భారత దేశ పర్యటన ముగించుని స్వదేశానికి వెడుతున్న సందర్భంలో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ అయనకు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు

గుజరాత్ టెక్స్‌టైల్స్ సమస్య పరిష్కారం

యజమానులకూ కార్మికులకూ మధ్య ఒప్పందం

అహమ్మదాబాదు, అక్టోబరు 14

వస్త్ర పరిశ్రమలోని కార్మికులకు 1959 నుంచి 62 వరకూ బోనస్ ఇచ్చే విషయంలో అహ్మదాబాద్ వస్త్ర కార్మిక సంఘం యాజమాన్య వరాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది

భారత ప్రధానికి అలహాబాద్‌లో వీడ్కోలు

అలహాబాద్ అక్టోబర్ 14

భారత ప్రధాని నెహ్రూ తన నియోజక వరములో ఒకరోజు గడిపి నేడు చిత్రకూటానికు బయలుదేరారు

ఆయనవెంట శ్రీమతి విజయలక్ష్మి కూడా ఉన్నారు

ఆయనకు శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రి సి బి గుప్తా ప్రభృతులు వీడ్కోలిచ్చారు

నగరాభివృద్ధి పథకాలకు కేంద్ర సహాయం

త్రివేంద్రం అక్టోబరు 14

నగరనిర్మాణ పథకాలకు తృతీయ పంచవర్షాలలో రు 8 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ ఇక్కడ మూడురోజుల పాటు జరుగనున్న టౌనుప్లానింగ్ సభలలో ఉపన్యసిస్తూ అన్నారు

అయితే ఈ సొమ్ము అవసరాలకు సరిపోదని తమకు తెలుసునని అయినా కేంద్రం చేసే సహాయం నామ మాత్రంగానే ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాలూ, అయా స్థానిక సంస్థలూ అధిక వ్యయాన్ని భరించవలసి ఉంటుందనీ అయిన తెలిపారు

(స్వ వి)

శ్రీ తెన్నేటి విశ్వనాథం 67 వ జన్మ దినోత్సవం

మచిలీపట్నం అక్టోబర్ 14

స్థానిక ప్రజాపార్టీ కార్యాలయంలో శ్రీ పోతరాజు హనుమంతరావు అధ్యక్షతను జరిగిన సభలో ఆంధ్ర పితామహుడు నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి 67 వ జన్మ దినోత్సవం జరుపబడింది

కృష్ణాజిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ శ్రీ కె పి మలిశారనుడు పురపాలకసంఘ మాజీఅధ్యక్షులు డా॥ పి యస్ పలపతిరావు, యల్లంరాజు వెంకట్రావు గారు శ్రీ విశ్వనాథగారి దేశ సేవాపరతను గూర్చి ప్రసంగించారు

శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తిగారు వందన సమర్పణ జేశారు

(స్వ వి)

సమితిలోతిరిగి సిరియా ప్రతినిధుల హాజరు

ఐక్యరాజ్యసమితి అక్టోబరు 14

ఐక్యరాజ్య సమితిలోతిరిగి సభ్యత్వం లభించగానే సిరియా ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో తమతమ స్థానాలలో వచ్చికూర్చున్నారు ఈ పరిణతి వరానికి ఫరీద్ జవన్‌లాయ నాయకత్వం వహిస్తున్నారు లోగడ సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వర్గంలో ఫరీద్ సిరియా సభ్యులుగా ఉన్నారు

సమితి సభ్యత్వపు హక్కులతో సిరియా అరబ్ రిపబ్లిక్ పునఃస్థాపితమైనదని సర్వసభ్య సమావేశ అధ్యక్షుడు మాంగిస్టిమ్ అన్నారు

అన్ని దేశాలతోనూ మిత్రదేశంగా వ్యవహరించాలని సిరియా వాంఛిస్తున్నదనీ సమితి సభ్యులకు అదికటుబడి ఉంటుందనీ సిరియా ప్రతినిధి తను ప్రసంగంలో పేర్కొన్నారు.

పాశ్చాత్యాల మధ్య సమితిలో సరియా ప్రతినిధులు ప్రవర్తిస్తారు అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు మాత్రం ఈ సంతోష కోలాహలంలో పాల్గొనలేదు

సమితిలో సభ్యత్వాన్ని కోరుతూ సిరియా ప్రధాని కుజ్బరీ విన్నపాన్ని అధ్యక్షుడు సిమ్ ఉదయం పూట జరిగిన సమావేశంలో సభ్యులకు తెలిపారు సాయంత్ర సమావేశానికి సిరియా ప్రతినిధివర్గం హాజరయింది

గాంధి, నెహ్రూలను అడ్డంపెట్టుకొన్న కాంగ్రెస్

జనసంఘనాయకుని విమర్శ

గుంటూరు అక్టోబరు 14

కాంగ్రెస్‌పార్టీవారు తమపార్టీప్రవాళిక తాముసాధించిన విజయాల మొదలైన వాటిపై ఆధారపడకుండా గాంధీగారిని, నెహ్రూనుఅడ్డంపెటుకొనినిట్టడుగుతారుఅనిజనసంఘప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాళ్ బుధవారం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

జాతీయ సమైక్యత జాతిభద్రత రక్షణ, జాతిఆర్థిక స్థోమతు-వాటిపై ఆధారపడి జనసంఘం పోటిచేస్తుంది అని అయన అన్నారు

సభకు జిలా జనసంఘం అధ్యక్షుడు శ్రీ రామనాథం అధ్యక్షత వహించారు

ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మూటాడుతూ యీ ఎన్నికలలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు వికంకాగలరనీ శ్రీ నంబూద్రిపాద్ కంటే కమ్యూనిస్టు అగ్రనాయకులే యీ విషయాన్ని వెలిబుచ్చారని అన్నారు

శ్రీ జి వి. యల్ నరసింహారావు వందన సమర్పణ చేశారు

బిజెర్టా ఖైదీలపై పైచి హింసాకాండ

అంతర్జాతీయ న్యాయ సంఘం ప్రకటన

జినేవా అక్టోబర్ 14

జూలై నెలలో ఫ్రెంచి పారాట్రూపరు బిజెర్టాలోని ఖైదీలను నానా హింసలపెటి చిత్రవధ చేశారని అంతర్జాతీయ న్యాయ సంఘం ఈ ఉదయం ఆరోపించింది

సెప్టెంబర్‌లో బిజెర్టాకు వెళ్ళిన పరిశీలక బృందం నివేదిక పైవివరాలను తెలుపుతున్నది.

ఈ హింసాకాండలో కొందరి చెవులు కోసేశారనీ కొందరి చేతులు విరిచేశారనీ, మరికొందరిని తుపాకి మడమలతో పొడిచారనీ నివేదిక పేర్కొన్నది.

జనవాణి

తెలంగాణా మార్కెట్ ఉద్యోగులకు పేకమిటి స్కేలు

అయ్యా!

1958 నవంబరు మాసములో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులందరికి పేకమిటి నిరయించిన వేతన పుస్కేలు అమలులోనికి వచ్చాయి ఈ విధానముతో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకూ మరియు స్థానిక సంస్థలలో పనిచేయు ఉద్యోగులకూ ఎంతో మేలు జరిగిందని నెప్పవచ్చును.

దాదాపు మూడు సంవత్సరముల నుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు మరియు స్థానిక సంస్థల ఉద్యోగులు పేకమిటి స్కేలువల లాభం పొందుతూవుంటే మార్కెటు కమిటి ఉద్యోగులకు ఇంతవరకు ఇటి స్కేల్స్ వర్తింప జేయకపోవడం విచారకరం

రాష్ట్రప్రభుత్వ వేతనాలతోగాని స్థానిక సంస్థల ఉద్యోగుల వేతనాలతోగాని పోల్చిచూచినట్టైతే తెలంగాణా మార్కెటు కమిటి ఉద్యోగుల స్కేల్స్ చాలా తక్కువ సుమారు ఒక సంవత్సరం క్రితం మార్కెటు కమిటిలచే పేకమిటి గేడ్స్ విషయమై రాష్ట్ర మార్కెటింగు కార్యాలయం అభిప్రాయ పేకరణ జరిపింది

రాష్ట్రప్రభుత్వోద్యోగులు మరియు స్థానిక సంస్థల ఉద్యోగుల మాదిరి మార్కెటుకమిటి ఉద్యోగులకు కూడా పేకమిటి స్కేల్సు వెంటనే వరింపజేయటం న్యాయమని మార్కెటు కమిటీలు అభిప్రాయం తెలిపివున్నాయి తమపరి మార్కెటు కమిటి ఉద్యోగులకు, పేకమిటి స్కేల్స్ వరింపజేయుటకు అనుమతింప వలసినదిగా రాష్ట్ర కార్యాలయం దరఖాస్తులను కోరి డైరక్టరేట్ అనుమతికూడా పొందినటు గత నాలుగైదు మాసములనుండి విన్నవిస్తున్నదేకాని, యింతవరకు ఎలాంటి ఉత్తరువులు వెలువడలేదు. ఇందుకు మార్కెటింగుకు ప్రత్యేక శాఖ అంటూ ఏర్పరచ బడకపోవుటయే ముఖ్యకారణమని అమలవలవల తలుస్తున్నది ఇందువల ఉద్యోగులు ఎంత కష్టపడినికి గురి అవుతున్నారో యోచించవలసి యున్నది. సంవత్సరాల తరబడి తోటి ఉద్యోగులు పేకమిటి స్కేల్స్‌వల లాభం పొందుతూంటే తెలంగాణా మార్కెటు కమిటి ఉద్యోగులు, నిరాశతో మానసికంగా అరకంగా ఎంత బలహీనపడుతున్నారో తక్షణ విచారణీయం ఉద్యోగులలో ఇలాంటి నిరాశా నిస్పృహలు అలముకొన్నప్పుడు అవ్యవస్థపట కర్తవ్యకులు నన్నగిల్లుతవి ఉత్సాహం, నిజాయితీ సమరతలు ఉద్యోగులలో కలిగివుంటేనే వ్యక్తిగత కార్యక్రమాలు సక్రమంగా నెరవేరుతనని విజ్ఞప్తి చేస్తున్నాను

యస్ నరసింహారావు
ఖమ్మం చైర్మన్ మార్కెటు కమిటి

ఎన్నికల సంఘంచే హరిజనులకు అన్యాయం

అయ్యా

భారత దేశములో సుమారు 8కోట హరిజనులకు కొన్ని వందల ఏండ తరబడి జరుగుచున్న అన్యాయమును గుర్తించిన మహాత్మాగాంధీ భారత రాజ్యాంగముద్వారా హరిజనాభ్యున్నతికి ఉపకరించు కొన్ని రాజకీయ హక్కులను ప్రసాదించి యున్నారు. కాంగ్రెసు సంస్థయేగాక అన్ని రాజకీయ పార్టీలవారు హరిజనులకు ప్రత్యేక రక్షణ లిచ్చుటకు అంగీకరించి యున్నారు ఇటి ఎన్నికలలో హరిజనులకివ్వవలసిన రిజర్వు అసెంబ్లి స్థానములను హరిజనేతరులకిచ్చుట అన్యాయము.

హరిజనోద్ధరణకు కంకణము కటుకొనిన కాంగ్రెసు సంస్థయే ఇలా చేయడం కంటె దుష్టచేష్టగా యున్నది

నమఖ్యం కె వెంకటేశ్వరరావు.

ప్రజల స్వాధ్యహరణం ప్రజాస్వామ్యమా ?

అయ్యా

ప్రభుత్వంవారు హాయిగా నడుస్తూన్న అనేక వ్యవస్థలను స్వాధీనం చేసుకొని తమ యాజమాన్యంలో మరింత బాగుగా ప్రజలకు సుఖకరంగా నడుపగలరని ఆశించెడు సమయంలో వారు చేపట్టుచున్నియు ప్రజలకు కష్టములే కలిగించుచున్నవని అందరూ తలిసినదే

అందరకూ తెలిసిన ఈ అంశము ప్రభుత్వము వారికి తెలియనందువలనే వారిటి పనికి సాహసించుచున్నారేమో యను మాన ము ఇదివరలో మాకు కలిగినది. కాని ప్రస్తుతము మా అభిమాన దినపత్రిక అంధ్రభూమిలో సంపాదక లేఖల శీర్షిక క్రింద జనవాణి పేర మీరు ఈ విషయములను పదే పదే ప్రభుత్వ దృష్టికి తెచ్చుచున్నను వారు తమ ప్రయత్నమును మానకుండుట చూడ వారు పటిన ఇండేటికి కాళ్ళు మూడే యున్నటు కనుపించుచున్నది.

రోడ్డు రవాణా విషయములో, నిర్బంధ విద్యావిధిక పందర్భములో, పుస్తక వ్యాపార విషయములో జరుగుచున్న అనేక తప్పటలు అలస్యములు అసంగత స్థితులు మీ పత్రికా ముఖమున ప్రజలు తెలుపుకొనుచున్నను వారికి వినబడుటలేదు ఇదియంతయు చెవిటి వాని ముందు శంఖారవమట్టి భావింపవలెనా?

మహారాజుల పాలనలో, ఇంగ్లీషువారి పరిపాలన కాలములో కూడా ప్రజలకింత బాధ పెట్టిన కనిపించదు

ఇది ప్రజా స్వామ్యయుగమను మన్నారు అనగా ప్రజల స్వామ్యములనుపరిపాలించు ప్రభుత్వమని అరమా? అటి అనిపించుచున్నది ఎప్పటికి నను ఈ ప్రభుత్వము ప్రజలను కష్టముల బారినుండి తొలగించక పోయినను ఇబ్బంది తెచ్చుకొని ఉన్న సుఖములను కూడ తొలగించ జాతీయీకరణ పేర మరికొన్ని చిక్కులను కలిగించని శుభసమయము వచ్చునా అని దగ్గరవంతుని ప్రార్థించుచున్నాము

రేపల్లె "ప్రభుత్వ పీడితసంఘము"

ఆకాశవాణి

సోమవారం 16-10-61

హైదరాబాద్. ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత 6.35 భక్తిరంజని, దేవీస్తుతి నవరాత్రి ప్రత్యేక కార్యక్రమము 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 మంచాల జగన్నాథరావు. 7.45 సంగీత శిక్షణ 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్తానీ సంగీత శిక్షణ 8 45 ప్రసార సమాప్తి

మ॥ 12.10 మాధ్యమిక పాఠశాలకు (ఉయా) 12.30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ రిలే) 1.00 పి ఎస్ రాజలక్ష్మి 1 50 ఆంగ్లంలో వార్తలు 2.00 హైదరాబాద్ బి వలె 2.10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాద్ బి వలె 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6.00 సాయిక ప్రకటన 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 హిందీలో కథనం కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 ముజలీ ? 30 కర్ణాటక సంగీతకచేరీ 9 00 ఆంగ్లమున వార్తలు 9 15 ఉర్దూలో వార్తలు 9 45 రసమయి 10.00 పారికథా సప్తాహము (విజయవాడ నుండి రిలే) 10.45 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్. బి

49 02 మీ (6120 కిలోసై)

6 34 హైదరాబాదు ఎ వలె 8 45 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై) 11.40 హైదరాబాద్ ఎ వలె 12.10 ఎస్ ఎస్ శ్రీనివాస్. వేణువు 12.80 హైదరాబాద్ ఎ వలె 2 10 పి ఎస్ రాజలక్ష్మి 2 30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె ఉ 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు, 7 15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 హైదరాబాదు ఎ వలె 9-15 లలిత సంగీత 9 30 హైదరాబాద్ ఎ వలె 10.45 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

337.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6 30 సుప్రభాతం 6 35 భక్తిరంజని (హైదరాబాద్ రిలే) 6 55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ ఎ వలె 7 45 సంగీత శిక్షణ 8 00 ఆంగ్లమునవార్తలు 8 15హిందీలోవార్తలు 8.30 ప్రసార సమాప్తి

మ॥ 11.30 రాష్ట్రగానము 12 10 లలితసంగీతం 12.30 కార్మికుల కార్యక్రమము 1 00 వాగంటి గంగరాజు వయిలిన్ 1.30 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా॥ 6.00 సాయిక ప్రకటన 6 05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 హైదరాబాద్ ఎ వలె 9.00 ఆంగ్లమున వార్తలు 9.30 వాగంటి గంగరాజు వయిలిన్ 9.45 రసమయి 10.00 కథాకాలక్షేపం అనుముల విశ్వనాథ భాగవతార్ 10 45 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ఆంధ్రభూమి

15-10-1961 ఆదివారం

మూడవప్రణాళికలో- గృహసౌకర్యాలు

పేడతల రంగారెడ్డి

రామాయణంలాంటి మూడు వేదాలో చెప్పినటే. ఆదునిక ప్రభుత్వాల ముఖ్యోద్దేశం ప్రజలందరికీ "తిండి, ఇల్లు, బట్ట" (సమకూర్చడం)అని ముక్తసరిగా చెప్పవచ్చును ఈ వ్యాసంలో గృహ వసతి సౌకర్యాల విషయమై వ్యాఖ్యానిస్తాను.

దేశంలో.ముఖ్యంగానగర ప్రాంతాలందు గృహ వసతి కొంత ఎక్కువగా ఉంది రెండో ప్రపంచ యుద్ధం, దేశ విభజన వలన గృహ వసతి పరిస్థితి మరీ విషమించింది. ఈ కొరతను తగ్గించడానికి మొదటి పంచవర్ష ప్రణాళిక కాలములో కొంత కృషి జరిగింది. మొదటి ప్రణాళికలో నగర ప్రాంతాలందు దాదాపు 13 లక్షల గృహాలైనా నిర్మించబడి యుంటాయని అంచనా వేయబడింది. రిజర్వుబ్యాంకు ఉజ్జాయింపు అంచనాబట్టి. మొదటి ప్రణాళికాలంలో ఐస్టీల్లో గృహనిర్మాణం క్రింద పెటుబడి సుమారు రూ. 300 కోట్లు ఉంది.

రెండో ప్రణాళికలో ప్రభుత్వం వ్యయం చేయవలసిన గృహ వసతి కేటాయింపులు ఎనిమిది నిర్దిష్టకార్యాలకు సంబంధించినవి1. ప్రభుత్వం సహాయంచేసే పారిశ్రామిక గృహవసతి రూ. 24 2 కోట్లు ; 2. తక్కువ ఆదాయ వర్గాల గృహవసతి రూ. 37 8 కోట్లు ; 3. యూనియన్ ప్రాంతాలో మధ్యతరగతివారి గృహ వసతి రూ. 0.3 కోట్లు ; 4 మురికి గూడెముల అభివృద్ధి రూ 9 9 కోటు 5 గ్రామీణ గృహవసతి రూ. 8.7 కోట్లు : 6 వ్యాపారపు పంటల తోట పనిచేసే కార్మికుల గృహవసతి 0 1 కోట్లు ; 7. ప్రభుత్వ గృహాలు రూ 2 కోటు ; 8. భూమి కరణ. అభివృద్ధి రూ. 1 1 కోట్లు.

పైన పేర్కొన్న గృహ నిర్మాణ పథకాలుకాక, పంచమంలో కొన్ని ప్రత్యేక వర్గాలకోసం కూడా ఇళ్లు నిర్మించబడ్డవి. షెడ్యూలు కులాలు జాతులకు, వెనుకబడినతరగతులకు, చేనేత పారిశ్రామికులకు, కాందిశీకులకు నిర్మించిన గృహాలు యీ తరగతి క్రింద వస్తవి. బొగ్గు, మైకా పరిశ్రమలో ఉన్న కార్మికులకోసం, కార్మిక సంక్షేమ నిధుల తోడ్పాటుతో, ఇళ్లు నిర్మించబడినవి. రెండో ప్రణాళికా కాలంలోపే మధ్యతరగతి వారికి గృహ నిర్మాణానికి జీవిత భీమాసంస్థ ధన సహాయం చేయనారంభించింది. తక్కువ ఆదాయంవారికి అదేవుద్దేశం కొని ఇళ్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు భీమాసంస్థ తోడ్పడింది. ఇదిగాక కేంద్ర ప్రభుత్వం, ప్రయివేటు రంగం తమ పిల్లలకోసం కూలా గృహాలు నిర్మించడం జరిగింది. రెండో ప్రణాళికా కాలంలో మొత్తం అయిదు లక్షల గృహాలు నిర్మించబడినవి. దినిలోపం రూ. 250 కోట్లు వెచ్చింపబడినవి.

ప్రభుత్వం ధన సహాయం చేసే పారిశ్రామిక గృహ పథకం 1952లో రూపొందించబడింది. ఈ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, చట్టబద్ధమైన గృహ నిర్మాణ బోర్డులకు, పురపాలక సంస్థలకు ఖర్చులో సగంభాగం ఋణంగానూ, సగభాగాన్ని విరాళంగానూ సమకూరుస్తుంది. పారిశ్రామిక కార్మికుల సహకారసంఘాలకు ప్రభుత్వం ఇచ్చే విరాళం ఖర్చుతో 25 శాతం ఉంటుంది ఋణం 65 శాతం ఉంటుంది పారిశ్రామికయజమానుల విషయంలో ఖర్చులో 75 శాతం సమకూర్చబడింది. (ఋణంగా 50 శాతం, విరాళంగా 25 శాతం) రెండో ప్రణాళిక ముగింపువరకు 1,00,000 ఇళ్లు పూర్తి అయినవి. 40 00 ఇళ్లు నిర్మాణంలో ఉన్నవి. విరాళపు పద్ధతి అదేకూడా కార్మికుల పోషణకు మించకుండా ఉండే యీ పథకం ఇంకా ఎక్కువగా పురోగమించేది. ఇందు మూలంగా కొన్ని సందర్భాల్లో ఇళ్లు ఖాళీగా ఉండిపోయినా పారిశ్రామిక కార్మికులకు గృహవసతిని సమకూర్చుటం పరిశ్రమల్లో సామర్థ్యాన్ని ఉత్పత్తిని అధికం చేయుటానికి అనివరం ఈ విషయంలో పరిశ్రమల యజమానులు ఇంకా ఎక్కువ బాధ్యతను అంగీకరించవలసి ఉంటుంది.

తక్కువ ఆదాయ వర్గపు గృహ పథకం క్రింద రూ 6.000 వార్షిక ఆదాయాన్ని మించనట్టి వ్యక్తులకు ఋణాలు లభిస్తవి. స్థలపు ఖరీదుతో సహా గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 80 శాతానికి సహాయం పరిమితమై ఉంటుంది. ఇంటికి రూ. 8,000లు మించకుండా ఉండాలి. స్థానిక సంస్థలకు, లాభాపేక్ష లేకుండా నడపబడే ప్రజా సంస్థలకు, గుర్తింపబడిన ప్రజారోగ్య విద్యాసంస్థలకు దర్మ సంస్థలకు, సహకార సంస్థలకు కూడా యీ సహాయం అందివ్వబడుతుంది. 1954లో పథకం ఆరంభమైనప్పటి నుంచి 85.000 ఇళ్లకు ఋణాలు మంజూరు చేయబడినాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధాలశాఖ, గత ఆగస్టు నెలలో నిర్వహించిన వివిధ ప్రచార కార్యక్రమాలను మొత్తం 4 46 874 మంది హాజరయ్యారు ఈ నెలలో యీ శాఖ ఆధ్వర్యాన 163 చలన చిత్ర ప్రదర్శనలు జరిగాయి 182374 మంది వాటిని చూచారు. 136 సంగీత, నాటక ప్రదర్శనలు జరిపారు. 178650 మంది వాటికి హాజరు అయ్యారు జిల్లా పౌరసంబంధముల శాఖాధికారులు 27 ప్రదర్శనలను నిర్వహించారు 8585 మంది వాటిని తిలకించారు. 166 బహిరంగ సభలు కూడా జరిపారు,

వెనుకబడినవారికి ప్రోత్సాహం లభించాలి

కాంగ్రెస్ బలపడటానికి అవసరమని అధ్యక్షునికి నివేదిక

హైదరాబాదు అక్టోబర్ 14

వెనుకబడిన తరగతులకు ప్రోత్సాహం లభిస్తే వారిలో ఉత్సాహం కలిగి కాంగ్రెస్ సంస్థ బలపడగలదని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి, ఎన్నికల సంఘ సభ్యులకు వెనుకబడిన తరగతులవారి తరపున ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో నివేదించారు.

ఇటీవల నగరంలోను, మిగిలిన ప్రాంతాలలోను జరిగిన పురపాలక సంఘ ఎన్నికలలో వెనుకబడిన తరగతుల అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందడం జరిగిందనికూడా యీ నివేదికలో ప్రస్తావించారు.

హైదరాబాద్ జిల్లాలో వెనుకబడిన తరగతులవారు 40 శాతం మాత్రమే ఉన్నా 60 శాతంపైగా స్థానాలు వీరికి లభించాయి.

పూర్వంలో మాదిరిగా కాంగ్రెస్ వెనుకబడిన తరగతులను నిర్లక్ష్యం చేస్తే, కాంగ్రెస్ బలహీనపడుతుందన్నారు.

బ్రిటిష్ గయానా స్వాతంత్ర్యం కాంక్ష

జార్జిటౌన్, అక్టోబరు 14

సత్వర స్వాతంత్ర్యం ఇవ్వాలనే తీర్మానాన్ని చర్చించడానికి బ్రిటిష్ గయానా శాసనసభ వచ్చే వారంలో సమావేశం కానున్నది. ఈ శాసన సభలో 35 మంది సభ్యులున్నారు. దక్షిణ అమెరికాలో నున్న గయానా 180 సంవత్సరాలనుంచీ బ్రిటిష్ వలస రాజ్యంగా ఉంటున్నది.

ఈ సమస్యపై ఎగువ సభకూడా వచ్చే మాసంలో చర్చిస్తుంది.

ఈ విషయంపై సంప్రదింపులు జరిపే నిమిత్తం డాక్టరు చెడ్డి జగన్ లండన్ వెళ్లారు.

ప్రస్తుతం వీరు అధ్యక్షుడు కిన్నిడితో సంప్రదింపులు జరుపుతున్నారు.

పాలరాతి ఫలకంపై తాజ్ మహల్ కథ

ఆగ్రా, అక్టోబరు 14

తాజమహల్ ప్రాంగణంలో యీ నమాధిని గూర్చిన విషయాలను ఆంగ్లభాషలో పాలరాతి ఫలకంపైన వ్రాసి అమర్చారు. పురాతన వస్తుపరిశోధనశాఖవారు ఒకవిదేశీయుడైన యొస్సన్‌మాలక్ అనే వ్యక్తి కోరికపై యిలా చేశారు. వాషింగ్‌టన్‌లోని భారతరాయబారి కార్యాలయం ద్వారా యీ కోరికను తెలియజేశారు ఆ విదేశీయుడు దీనికయ్యే ఖర్చు భరిస్తా నన్నాడట. సింహద్వారం వద్ద ఇంగలో వ్రాయబడ్డ ఫలకాన్ని ఉంచారు. హిందీలో మరొకటి తయారౌతున్నది.

తడికెలపూడి అధ్యక్షుని ఎన్నిక

హైకోర్టులో రివిజన్

హైదరాబాదు అక్టోబరు 14

పశ్చిమ గోదావరి జిల్లా, తడికెలపూడి గ్రామపంచాయతీ అధ్యక్షుని ఎన్నిక చెల్లేదనంటూ ఎన్నికల కమీషనర్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా పెరవలి వేంకటేశ్వరరావు సమర్పించిన రివిజన్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి చంద్రశేఖర శాస్త్రి అమోదించారు

శ్రీ వేంకటేశ్వరరావు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారన్న సమాచారం జరగలేదని సభ్యుల సమావేశం జరగలేదని తద్వారా ఈ ఎన్నిక చెల్లదనీ పంచాయతీ సభ్యుడు శ్రీ కె సోమయ్య అప్పీలును పురస్కరించుకొని ఎన్నికల కమీషనర్ (జిల్లా మునసబు) తీర్పు ఇచ్చారు.

క్రమేణా మెరుగవుతున్న తారాసింగ్ ఆరోగ్యం

అమృతసర్, అక్టోబర్ 13

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం క్రమేణా బాగుపడుతున్నది అంతా సవ్యంగా జరిగితే మంగళవారం వాడు అయనను అనుపత్రి నుంచి డిశ్చార్జి చేస్తారని డాక్టర్లు వ్యక్తపరిచారు.

కొత్త వేతనాల స్కేళ్ల వివరాలు

(1వ పేజీ తరువాయి)

5-185 స్కేలు. రు 62 8-92 4-120 స్కేలు గల వారికి రు 100 4 120 5-145 స్కేలు రు 85-8 100-4-120 స్కేలు పొందుతున్న వారికి రు 115 4-185-5-145 స్కేలు. రు 75-8-105 5-150 స్కేలు వారికి రు 110 4 180-5 150-7 1/2-180 స్కేలు రు 90 4 110-5-150 రు 125 5-150 7 1/2-180 స్కేలులకు జిల్లా వ్యవసాయ శాఖాధికారుకు జిలా వెటర్నరీ అధికారులకు జిలా విద్యాశాఖాధికార్లకు, గజిటెడ్ హెడ్మాస్టర్లకు సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్లకు అసిస్టెంట్ సివిల్ సర్జన్లకు, డెంటల్ సర్జన్లకు కాత స్కేలు రు 325-20-425-25-700 స్కేలు లభిస్తుంది. అయితే జిలా బ్రోజరీ ఆఫీసర్లకు, అసిస్టెంట్ సివిల్ సర్జన్‌లకు రు 400-800 పెలక్షన్ గ్రేడు కూడా వర్తిస్తుంది. తహసిల్దార్‌లకు బి డి వోలకు సూపరింటెండెంటుకు డిప్యూటి కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్‌లకూ, అసిస్టెంట్ బ్రోజరీ ఆఫీసర్‌లకూ జుడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటుకూ. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకూ డిస్ట్రిక్టు ఎంప్లాయి మెంటు ఆఫీసర్లకూ డిస్ట్రిక్టు ప్రొటోకాల్ ఆఫీసర్‌లకు: పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లకూ రు 250 450 గ్రేడువర్తిస్తుంది

ఐదులుగాను. 125-5 5-155 7 1/2-200 సెక్రటేరియట్ అప్పర్ డివిజన్ క్లర్కులకు కొత్త స్కేలు రు 125 5 160 7 1/2 200 తదితర యు డి.లకు కొతస్కేలు రు 125 5 160-7 1/2-200 రు 90 4 110 5 150-7 1/2 180 స్కేలు వారికి రు 125 5 150-7 1 2 200 రు 90 4 110-150 7 1/2 200 స్కేలువారికి రు 125 5 155 7 1/2 200-10-240 రు 100 5 140-7 1/2-210 స్కేలు వారికి రు 140-5-155 7 1/2 200-10 240-రు 120 5 140 7 1/2 200 స్కేలువారికి రు 1 0 7 1/2 1210 10 240 రు 120 5 150 7 1/2 210-10 050. స్కేలు వారికి 150-7 1/2-210-10 320 రు 120 5-150-7 1 2 210 10 300 స్కేలు వారికి 150 7 1.2 210 10 300-15-375

రు. 150-7 1 2-210-10-250 స్కేలు వారికి 180-7 1/2-210-10-320 జూనియర్ మావరింటెండెంట్లకు సీనియర్ మావరింటెండెంటుకు రు 180-7 1/2-210-10-290-15 850

రు 150-7 1/2-210 280 స్కేలు వారికి రు 180-7 1/2 210 10 290 15-850. రు 160-7 1/2 210-10-300 స్కేలు వారికి రు 180-7 1/2-210-10-300-15-375 ఈ స్కేలు సీనియర్ మావరింటెండెంట్‌లకు కాని ఇతరులకు వర్తిస్తుంది

రు 180-7 1/2 210-10 250 స్కేలు వారికి రు 220-10 820

రు. 180 7 1/2 210 10-300 స్కేలు వారికి రు 220 10-300-15-375

రు. 180-7 1/2 210 10-290-15 850 మరియు 200 10 290-15 850 స్కేళ్ళ వారికి 220-10-290-15-425 లభిస్తుంది

రు. 200-10-310-15 400 స్కేలు వారికి 230-10 280-15-475

రు 200-20-400 స్కేలు వారికి రు. 250-20 450-25-500.

రు. 250 50/2 400 మరియు రు. 250-10-310-15 400 స్కేళ్ళ వారికి రు. 325 15-400 20-500 లభిస్తుంది.

గెజిటెడ్ ఉద్యోగులు

వర్కర్స్ కమిషన్ చెర్మన్‌కు వర్తిస్తుతం లభిస్తున్న ఏక మొత్తం జీతం రు. 2000లను రు. 2250కు పెంచారు. సభ్యుల వర్తిస్తుం జీతాలు రు 1500 కును 1750 హెచ్చించారు కార్యదర్శికి వర్తిస్తుతం లభిస్తున్న వేతనం రు 800-1200 ను రు. 900-50-1200 కు పెంచారు

సెక్రటేరియట్‌లోని డిప్యూటి సెక్రటేరీలకు ప్రస్తుతపు రు 700-1000 సెల్కుకు బదులుగా రు 900-50 12000 స్కేలు లభిస్తుంది రు 850 1000 స్కేలును పొందుతున్న లిజిస్లేటివ్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీకి రు 900 50-1200 స్కేలు లభిస్తుంది ప్రస్తుతం రు 475 700 మరియు రు 400 700 స్కేళ్ళు పొందుతున్న సెక్రటేరియట్‌లోని అసిస్టెంట్ సెక్రటరీలకు రు 550 40-750-50-800 స్కేలు లభిస్తుంది ప్రస్తుతం రు. 1400 100 2-1800 స్కేలులోవున్న అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టు రిజిస్ట్రార్‌లకు రు 1400-50-1500-60-1800 స్కేలులభిస్తుంది ప్రస్తుతం రు. 1500-100/2 1800 స్కేలులో వున్న చీఫ్ ఇంజనీర్లకు వైద్య, శాఖ డైరెక్టరుకు రు 1500-60-1800 స్కేలు లభిస్తుంది ప్రస్తుతము రు 1250-125/2-1500 స్కేలులో వున్న వ్యవసాయ, శాఖ డైరెక్టర్ వ్యవసాయ శాఖ డైరెక్టర్, చీఫ్ కన్సర్వేటివ్ ఆఫీసర్ సహకార సంఘాల రిజిస్ట్రార్ రు 1250 50-1600 స్కేలును పొందుతారు

ఎక్సైజ్ శాఖ డైరెక్టరుకు రు 1100-50 1400 స్కేలు లభిస్తుంది ట్రెజరీలు అకౌంటు డైరెక్టర్‌లకు రు 1100-50-1300 స్కేలు లభిస్తుంది ప్రస్తుతం 1000-1800 స్కేలును పొందుతున్న జిల్లా సెషన్స్ జడీలకు రు 1100 50-1500-60 1800 స్కేలు లభిస్తుంది ప్రస్తుతం 1000-100-1200 స్కేలులోవున్న పి. డబ్ల్యు సూపరింటెండింగ్ ఇంజనీర్‌లకు పారిశ్రామిక వర్కర్స్‌కు రు 1100 50-1300 స్కేలు లభిస్తుంది

రు 500 50/2 - 850 స్కేలులో వున్న ఎక్సిక్యూటివ్ ఇంజనీర్‌లకు రు. 450 - 75 2 - 750 స్కేలులో వున్న సివిల్ సర్జన్‌లకు కొత్త స్కేలు రు 600 40-1000 లభిస్తుంది

రు 420 - 750 స్కేలులో వున్న వ్యవసాయశాఖ పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్‌లకు రు 500-80-650-40-850 స్కేలు లభిస్తుంది

డిప్యూటి కలెక్టర్‌లకు, వాణిజ్య పన్ను అధికారులకు. పోలీసు డిప్యూటి మావరింటెండెంట్లకు పబ్లిక్ అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు డిస్ట్రిక్టు ఎంప్లాయి మెంటు ఆఫీసర్లకూ డిస్ట్రిక్టు ప్రొటోకాల్ ఆఫీసర్‌లకు: పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లకూ రు 250 450 గ్రేడువర్తిస్తుంది

ఐదులుగాను. 125-5 5-155 7 1/2-200 సెక్రటేరియట్ అప్పర్ డివిజన్ క్లర్కులకు కొత్త స్కేలు రు 125 5 160 7 1/2 200 తదితర యు డి.లకు కొతస్కేలు రు 125 5 160-7 1/2-200 రు 90 4 110 5 150-7 1/2 180 స్కేలు వారికి రు 125 5 150-7 1 2 200 రు 90 4 110-150 7 1/2 200 స్కేలువారికి రు 125 5 155 7 1/2 200-10-240 రు 100 5 140-7 1/2-210 స్కేలు వారికి రు 140-5-155 7 1/2 200-10 240-రు 120 5 140 7 1/2 200 స్కేలువారికి రు 1 0 7 1/2 1210 10 240 రు 120 5 150 7 1/2 210-10 050. స్కేలు వారికి 150-7 1/2-210-10 320 రు 120 5-150-7 1 2 210 10 300 స్కేలు వారికి 150 7 1.2 210 10 300-15-375

రు. 150-7 1 2-210-10-250 స్కేలు వారికి 180-7 1/2-210-10-320 జూనియర్ మావరింటెండెంట్లకు సీనియర్ మావరింటెండెంటుకు రు 180-7 1/2-210-10-290-15 850

రు 150-7 1/2-210 280 స్కేలు వారికి రు 180-7 1/2 210 10 290 15-850. రు 160-7 1/2 210-10-300 స్కేలు వారికి రు 180-7 1/2-210-10-300-15-375 ఈ స్కేలు సీనియర్ మావరింటెండెంట్‌లకు కాని ఇతరులకు వర్తిస్తుంది

రు 180-7 1/2 210-10 250 స్కేలు వారికి రు 220-10 820

రు. 180 7 1/2 210 10-300 స్కేలు వారికి రు 220 10-300-15-375

రు. 180-7 1/2 210 10-290-15 850 మరియు 200 10 290-15 850 స్కేళ్ళ వారికి 220-10-290-15-425 లభిస్తుంది

రు. 200-10-310-15 400 స్కేలు వారికి 230-10 280-15-475

రు 200-20-400 స్కేలు వారికి రు. 250-20 450-25-500.

రు. 250 50/2 400 మరియు రు. 250-10-310-15 400 స్కేళ్ళ వారికి రు. 325 15-400 20-500 లభిస్తుంది.

ట్రైనింగు పొందని మెట్రిక్యులేట్ ఉపాధ్యాయులు

రు. 35-60 స్కేలు మీద రు. 38లు బేసిక్ వేతనం నిర్ణయం

హైదరాబాద్ అక్టోబరు 14

ట్రైనింగు పొందని మెట్రిక్యులేట్ ఉపాధ్యాయులకు రు 35 60 స్కేలు మీద రు 38లు బేసిక్ వేతనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తిని అనుసరించి యీ నిర్ణయం చేశారు మొదటి ఈ స్కేలు హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులకోసం నిర్ణయించబడింది

పి యు సి కాని లేక మల్టీపర్పస్ పరీక్షలోకాని ఉత్తీర్ణులయిన వారికి ఇదే స్కేలులో రు 38లు బేసిక్ వేతనం ఇస్తారు

పెక్కండరీ గ్రేడ్ ఎలిమెంటరీగ్రేడ్ ఉపాధ్యాయుల వేతనాలు 2 3 సంవత్సరంలో ఉండాలని కూడా నిర్ణయించారు

ప్రస్తుతం ఉన్న రు 30-45 స్కేలును రద్దు చేయాలనీ యీ స్కేలులో ఉన్న ఉద్యోగులను తక్షణమే ఉన్నత శ్రేణికి సంపాలని కూడా నిర్ణయించారు.

సాంఘిక సంక్షేమశాఖ వారి లాటరీ

జయప్రదం చేయాలని కలెక్టరు విజ్ఞప్తి

ఏలూరు అక్టోబరు 14

ఆంధ్రప్రదేశ్ పాంబుక సంక్షేమ శాఖవారు నిర్వహిస్తున్న లాటరీసంకల్పంలో ఈ జిల్లాకు రు. 55 వేల రూపాయల టిక్కెట్లు పంపడం జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ వర్దర్‌ఖాన్ ఈ పథకాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు

(స్వ వి)

సుల్తాన్‌షాహి యువజన సంఘం

హైదరాబాదు అక్టోబరు 14

సుల్తాన్‌షాహి యువజన సంఘానికి యీ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీ రాయ్ సుహబూబ్ వారాయణ్ అధ్యక్షుడు శ్రీ పి నారాయణస్వామి ఉపాధ్యక్షుడు శ్రీ పి రవీందర్ ప్రధాన కార్యదర్శి సంయుక్త కార్యదర్శులు శ్రీ కె సురేందర్‌రాజ్. శ్రీ జి నాగరత్నం శ్రీ కె వెంకటస్వామి; కోశాధికారి మరోనలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అణ్వాస్త్ర పరీక్షల పునః ప్రారంభం పట్ల నిరసన

(గ)

సమితికి కెనడా, తదితర 16 దేశాల తీర్మానం

సమితి (న్యూయార్కు)

అక్టోబరు 14

అణ్వస్త్ర పాటన పరీక్షలను పునః ప్రారంభించడం వలన వలు ప్రాంతాలలో అణుధూళి పాతంవిపారమైందని నిరసన తెలుపుతున్న తీర్మానంముసాయిదాను కెనడా మరో 16 దేశాలు నేడు సమితికి సమర్పించాయి ఈ అణు పరీక్షల ప్రారంభంవలన ఈతరం వారి ఆరోగ్య మే కాకనున్న తరాలవారి ఆరోగ్యంకూడా బాగా దెబ్బతినగలదని అందుకు అగ్రరాజ్యాలే బాధత వహించవలసి వుంటుందని ఆ తీర్మానం స్పష్టీకరించింది

సమితి ప్రత్యేక రాజకీయ సంఘం ఈ తీర్మానాన్ని సోమవారం నాడు పరిశీలిస్తుంది

పోలీసు శతజయంతి కార్యక్రమం

హైదరాబాదు అక్టోబరు 14

మూడురోజులపాటు జరిగే పోలీసు శతజయంతి, త్యాగాలు ఇక్కడ అక్టోబరు 19 న ప్రారంభమవుతాయి

"పోలీసులు - పౌరసంబంధాలు" అన్న అంశంపైన అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె వి కె మూర్తి అక్టోబర్ 19 వ అకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ప్రసంగిస్తారు. తరువాత ప్రశ్నలు - సమాధానాలు కార్యక్రమం జరుగుతుంది గడచిన నంవత్సరాల క్రితం ప్రమాదము పోలీసు పటం అమలులోకి వచ్చిన అక్టోబర్ 21 న బహిరంగ సభ జరుగుతుంది అనంతరం వినోద కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమం జరుగుతాయి

హెల్త్ ఆఫీసర్‌లకు జైలు సూపరింటెండెంటుకు, జిల్లా ముని సిపల్ కొత్తస్కేలు రు 875 25-500-30-800 స్కేలు లభిస్తుంది

పిడబ్ల్యుడి అసిస్టెంటు ఇంజనీర్‌లకు ప్రొబేషన్ అసిస్టెంట్ కన్సర్వేటర్‌లకు కొత్త స్కేలు రు 850-20-450-25-750 స్కేలు లభిస్తుంది.

క్రీడాభూమి

ఎమ్.సి.సి.తో పోటీలో పాక్ ప్రెసిడెంట్ 11 జట్టు పైచేయి

రావల్పిండి అక్టోబరు 14

ప్రెసిడెంట్ 11, ఎమ్ సి సి. జట్టు మధ్య ఇక్కడ జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీ రెండవ రోజు ఆట ముగిసేసమయానికి నేడు ప్రెసిడెంట్ 11జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో మొత్తం 95 పరుగులు సాధించగలిగినది

అంతకుముందు ఎమ్ సి సి జట్టు తమ ప్రథమ ఇన్నింగ్స్‌లో 167 పరుగులు మాత్రమే సాధించి అంతా ఔట్ అయ్యారు. అంటే మొదటి ఇన్నింగ్స్‌లో ప్రెసిడెంట్ 11 కన్నా ఎమ్ సి సి జట్టు 11 పరుగులు వెనుక బడిందన్నమాట

డి. సి. ఎం. పుట్‌బాల్ సెమిఫైనల్స్‌లో హైదరాబాదు జట్టు ఓటమి

న్యూఢిల్లీ అక్టోబర్ 14

డి సి ఎం పుట్‌బాల్ టోర్నమెంటర్ మధ్యాహ్నం రెజిమెంటల్ సెంటర్ నేడు హైదరాబాదు సికింద్రాబాద్ కాలేజ్ ఫుట్‌బాల్ జట్టు మధ్య 3-1 స్కోరుతో ఓడించి ఫైనల్స్‌కు వచ్చినది

తంగరాజ్ లేవందువల(మహమ్మదన్ స్పోరింగ్ జట్టులో జేరాడు) కొంతబలహీనమే అయినప్పటికి రెజిమెంటల్ జట్టు గెలుపు మాదేనన్న ధీమాతో ఆట ప్రారంభించి అరు నిమిషాలలోనే ఒక గోలు సాధించారు హైదరాబాద్ జట్టు సాధించ గలిగిన ఒకే ఒకగోలు 18 వ నిమిషంలో లభించినది.

నగరంలో బాస్కెట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు

డిసెంబర్‌లో జాతీయ టీకి సన్నాహాలు

హైదరాబాద్, అక్టోబర్ 14

డిసెంబర్ 17 నుంచి ఇక్కడ జరగనున్న 12వ జాతీయ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో అన్ని రాష్ట్రాలు, సర్వీసెస్, రైల్వేల జట్లు పాల్గొంటున్నాయి.

పెక్కు రాష్ట్రాలు మహిళల జూనియర్ జట్లును కూడా పంపుతున్నాయి ఈ పోటీలలో మహిళలు జూనియర్‌తోనే మొత్తం సుమారు 5 వేల మంది ఆటగాళ్లు పాల్గొంటారు.

హైదరాబాద్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారు ఈ పోటీలకు వారీయిస్తున్న సన్నాహాలు జరుపుతున్నారు ఇందుకు వారు 12 ఉపసంఘాలను నిర్వహించారు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ మాడల రామచంద్రారెడ్డి అధ్యక్షుడుగా ఒక ఆహ్వాన సంఘం నిర్వడినది.

సమితితో షోంబే నిర్బంధ ఒడంబడిక

ఖైదీల మార్పిడికి ఏర్పాట్లు

ఎలిజబెత్‌విల్ అక్టోబరు 14

గత రాత్రి సంతకాలు పెట్టి నిర్బంధ ఒడంబడిక ప్రకారం తన స్వాధీనంలో వున్న భవనాలను సమితికి షోంబే అప్పగిస్తుంది. ఇరు పక్షాల మధ్య ఖైదీల మార్పిడి జరుగుతుంది సంఘర్షణలు ఆగిపోయాయి

ఖైదీల మార్పిడి పోలు వారం నాడు జరుగుతుంది.

ఇక్కడి విమానాశ్రయంలో రాత్రి పోలు యదా ప్రకారం సాగుతాయి.

అధికార వర్గకటన

నిర్బంధ ఒప్పందంపైన సమితి సివిలియన్ ప్రతినిధి శ్రీ మహమూద్ ఖియారి కటాంగా అధ్యక్షుడు శ్రీ మెయిపే షోంబేలు సంతకాలు చేశారని నేరుక్కడ అధికారికంగా వర్గకటించారు

28 రోజులు సంప్రదింపులు జరిగిన అనంతరం నిర్బంధ ఒప్పందంపైన గతరాత్రి సంతకాలు చేశారు.

కాంగోలోని సమితి సైనిక దళాల మధ్య కటాంగా పైనికదళాల మధ్య పోరు సెప్టెంబర్ 18 వ ప్రారంభమయింది. అందోలాలో సెప్టెంబర్ 20 వ తేదీన ఒప్పందం వ్యాపారం గాదుమ కాత్కాలికంగా విరమించారు.

ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్ అక్టోబర్ 14

ఉస్మానియా యూనివర్సిటీ వచ్చే స్నాతకోత్సవం 1961 డిసెంబర్ 8వ వారంలోవ జరుగుతుంది. తేదీ వివరాలు తర్వాత ప్రకటిస్తారు. ఈస్నాతకోత్సవంలో 1961 మార్చి - సెప్టెంబర్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి డిగ్రీలు ఇవ్వబడు

డిగ్రీలు పొందదలచినవారు 1961 నవంబర్ 18 వ తేదీలోగా అరు రూపాయల ఫీజుతో దరఖాస్తులను పరీక్షా శాఖకు పంపవలెను. రోజుకు రూపాయి అపరాధ రుసుముతో దరఖాస్తులను నవంబర్ 25 వరకు స్వీకరిస్తారు దరఖాస్తు ఫారములు 50 నయాపైసలు చెల్లించి మేనేజర్, యూనివర్సిటీ ప్రెస్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాదు నిచ్చి వామా మంచి పొందవచ్చు. 1961 మార్చికి ముందు పరీక్షలు హ్యాస్టెల్ విద్యార్థులదరఖాస్తులనుస్వీకరించబడు వారునిరిత్తదరఖాస్తు ఫారముతోపాటు 15రూపాయలుఫీజు చెలించవలెనియా డిత్రిని పొంద వలసిఉంటుంది.

విశ్వవిద్యాలయ సహాయ కార్యకర్తల

హైదరాబాద్, అక్టోబర్ 14

ఉస్మానియా విశ్వవిద్యాలయం సహాయ కార్యకర్తలు ఎడమ చేతిపై తుపాకి చిహ్నం ధరించి ఉంటారని విశ్వవిద్యాలయం సహాయ కార్యకర్తల దసీం ప్రధాన నిర్వహణాధికారి ప్రకటనున్నారు. ఆటపట్టు రంగులో వున్న 8అంగుళాల వెడల్పాటి దవవరి వస్త్రం పై తుపాకి చిహ్నం ముద్రించి ఉంటుంది. దాని పై విశ్వవిద్యాలయం ముద్ర కూడా వుండి సహాయ కార్యకర్త అనే అక్షరాలు ఉంటాయి ఈ తుపాకి గుర్తును టిక్కెట్టుగా గాని స్టామ్పుగా గాని యెక్కడా ఉపయోగించరాదు. విశ్వవిద్యాలయ విద్యార్థుల క్రమ శిక్షణ గురించి పత్రికా సమాచారం కావల్సినవారు యీ చిహ్నాలు ధరించిన వారిని కలుసుకొనవచ్చును ఈ చిహ్నం ధరించిన కార్యకర్తలపై అనుమానమున్నయడల వారి గుర్తింపు కార్డును చూడవచ్చును దానిపై గుర్తింపు ముద్రణ ఉంటుంది. దొంగ గుర్తింపులు కనుగొనినవారు. ప్రధాన నిర్వహణాధికారికి ఆ విషయం తెల్పవలెను.

నర్సరావుపేట అక్టోబర్ 14

స్థానిక యస్ యస్ ఎన్ కళాశాల అడిటోరియంలో కళాశాల వజ్రోత్సవార్థం కుమారి యామిని కృష్ణమూర్తి (నుద్రామ) నాట్య ప్రదర్శన ఇటీవల జరిగింది.

గవర్నర్ ఖమ్మం పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 14

అంతరంగిక సిబ్బంది వెంటరాగా గవర్నర్ శ్రీ నవాబ్ నేడు ఖమ్మం జిల్లా పర్యటనకు వెళ్లారు.

శ్రీ గొతులచ్చన్న పర్యటన

హైదరాబాదు, అక్టోబరు 14

బరోడాలో జరిగిన వ్యవసాయదారి సమావేశానికిహాజరై నగరానికి తిరిగి వచ్చిన శ్రీ లచ్చన్న యీ నెల 16 న ఐయలుదేరి గుంటూరు తదితర ప్రాంతాలలో పర్యటిస్తారు అక్టోబరు 20 కి శ్రీకాకుళం చేరి జిల్లా పార్టీ ఎన్నికల సంఘ సమావేశానికి హాజరవుతారు

విదర్భలో వరదల పరిస్థితి

నాగపూర్ అక్టోబర్ 14

విదర్భలోని అకోలా బులాదా జిల్లాలకు వరదల కెడద పూర్తిగా తప్పినట్టే అక్కడ సహాయక చర్యలు పునరాదాన కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి అకోలాలోని చుట్టూవున్న రహదార్లలోనూ రాకపోకలు యథాప్రకారం జరుగగలదు

ఏలూరు, అక్టోబరు 14

కలీపాలను అమ్మాడనే నేరంపై ఏలూరు పురపాలక సంఘ ఆరోగ్య శాఖకుచెందిన శ్రీ వి నాగేశ్వర్రావు శాఖూరి దాలయ్యపై కేసుపెట్టారు. అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పై ఆర్ పానన్నగౌడ్ ముద్దాయికి కఠిన శిక్ష విధించారు.

ఆనంతపురం జిల్లా క్షామ బాధితులకు సహాయం

మరో 10 లక్షలు మంజూరు

హైదరాబాదు, అక్టోబర్ 14

అనంతపురం జిల్లాలోని క్షామ బాధితుల సహాయార్థం అదనంగా రు, 10 లక్షలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు మంజూరుచేసింది ఇంతవరకూ మంజూరయిన మొత్తం రు 20 లక్షలు.

అనంతపురం జిల్లాలోని అనంతపురం, దర్మవరం. కళ్యాణదుర్గ రాయదుర్గ తాలూకాలూ, పెనుకొండ ఉరవకొండ, మడకశిర తాలూకాలలోని కొన్ని భాగాలూఅనావృష్టికి గురి అ

వ్యాపార సరళి

[కొత్తూరు సీతయ్యగుప్త]
ఫోన్ : (4255)
శనివారం, 14-10-1961
100 కిలోగ్రాముల తూకంలో

వరిబియ్యం	66-50	78-00
ముతక బి:	58 50	57.00
అక్కుళ్ళు	56-00	61.00
19 నెంబరు బి:	57.00	60.00
గొట్టు	50.00	52.00
24 నెం. బి:	67.00	68.00
యస్.ఎ.ఎ. బి:	66-00	67.00
కుమ బి:	60-00	61.00
ఎ. 12	65.00	66.00
డి. బి.	62-00	62.00
తెల్ల జొన్నలు	36-00	40.00
తట్టి జొన్నలు	31-00	35.50
పచ్చ జొ:	—	—
పసుపు	110.00	120.00
కందులు	42-00	44 00
ఎర్ర కందులు	34 50	36 00
పెసలు	36.00	40 35
మినుములు	50 25	55.70
లంకలు	—	—
పెసరగలు	44.00	47.50
ఉలవలు	29 50	32.25
బెల్లం	25 00	35.00
మిర్చి	98.00	136 00
తింతవంకు	88.00	105 00
ఉల్లిగడ్డ	27.00	44 50
గోధుమ	56.00	61.00
ఎర్రగోధుమ	—	—
మక్క గోధుమ	—	—
కుమలు	42 00	44 50
మువ్వలు	95.00	105.00
ఆలాదిపలకు కొ:	55-00	65.00
,, పాతది	115.00	118 00
,, పెద్దది		—
అముదాలు	62.00	68.00
వత్తిగింజలు	29.00	35.00
నూనె 10 కి.గ్రా	18.75	—
పెద్ద కందివప్ప	60.00	62 00
చిన్నకందివప్ప	52.00	58 00
మునప వప్ప	75.00	76.00
పెసరవప్ప	54-00	55 50
పెసగ వప్ప	53.00	54.00
శెనగవప్ప	55.00	56.00
అంకవప్ప కొత్తది	38-00	41.00
తనియలు కొ:	55.00	64 00
ఆలావిత్తనాలు	42-50	54 50

దెబ్బర భూమయ్య నారాయణ
వెండి బంగారం వగలవర్తకులు
పెదంబర్ బజార్
(ఫోన్ : 5280)

తేటపు బంగారం	146-00

కాస్త్రోపై క్యూబా రాయబారి ఆరోపణ

పారిస్ అక్టోబరు 13

ఫ్రాన్సులోని క్యూబారాయబారిగా పనిచేస్తూ అరోపా క్యూబా ప్రధాని పిడల్ కాస్త్రోను కమ్యూనిస్టు దిష్టిబొమ్మగా చిత్రిస్తూ ఆరోపించాడు అరోపాను రాయబారి పదవినుంచి తొలగించిన విషయం అయన ఈ ఆరోపణగావించాడు

కిపాస్ మార్కు బిళ్ళ	146 25
వెండి నంద తులాలకు	288.00
,, తు 1 కి	2.49
వవరను	93 00

బొంబాయి మార్కెటు

బొంబాయి అక్టోబర్ 14

బుతియన్:	
వెండి రేటి	205.80
బాయిదా	206 50
బంగారం రేటి	125 00
వవరన్	96.75
(వత్తి రేటి (క్వింటల్ ధర)	
బెంగాల్ దేశి సు.	229.00 263.00
దోలేరా	218.00 219 00
జరిలా	229.00 256.00
విజయాబ్రోన్	259-00 298.00
విదేశి	
కార్పాస్	1625 00 1950.00
మాథాన్	185 00 185.00
నూనెగింజలు (బాయిదా	
అముదాలు (మా)	159 12
వేరు పెసగ (బ)	202 12
అవిశె (మా)	85 90
(వత్తి గింజలు (బ)	93 75
నూనె గింజలు (రేటి)	
వేరుపెసగ పెదవి	48 50
,, (నిజాం)	44 50
కోరమాండల్ (కొత్తది)	48.75
	45 75
అవిశె (పెదవి)	39 25
(చిన్నది)	37-50
అముదాలు (మద్రాసు)	82.50
(పెదవి)	81 25
వేరుశనగ నూనె (రేటి)	18 90
ఆవనూనె (రేటి)	17 90
అముదం మొదటిపటు	14 80
రెండవ రకం	14 85
కొబ్బరినూనె	24 00
కర్పూరం (రేటి)	21 50
అవంగాలు (,,)	365.00
మిరియాలు (,,)	206.00
పాదరసం	2600-00
రాగితుక్క	226-00
సీసం	71-00
తగరం	147.00

ఉక్కుకాగితం

న్యూయార్క్ అక్టోబరు 14

ఒక అమెరికా దేశపు కాగితపు సంచులు తయారు చేసే వ్యక్తి ఉక్కుతీగలు, కాగితం మధ్య ఉంచి కొత్తరకం కాగితాన్ని తయారు చేశాడు సిమెంటు యిసుక మొదలైన బారమైన వస్తువులని నింపడానికి ఇవి ఉపయోగపడతాయి కాగితాన్ని వెనకాల వేసి (సామాను వేసి మూసివేసి) తలుపులను లినింగ్ వేసేందుకుకూడా ఇది ఉపయోగిస్తుంది.

దక్షిణ బర్మాలో వింత వ్యాధి

218 మంది మృతి

రంగూన్ అక్టోబర్ 14

దక్షిణ బర్మాలోని పరద పీఠిత ప్రాంతాలలో ఒక వింతరకం అంటువ్యాధి ప్రబలమైంది గ్రామాలలో ప్రమాదకరమైన జ్వరం తినక పోవడంవల్ల యీ వ్యాధి పోకుతున్నట్టు డాక్టరు గుర్తించారు

ఈ వ్యాధి 800 మందికి పోకగా 218 మంది మరణించారు

ఈ వ్యాధి లక్షణం ఏ మంటే ఒళ్ళంతా వాపులు కళ్ళ నొప్పులు వేగంగా బలము బరువు తగ్గిపోవడం ప్రారంభమై మూడవ రోజు నుంచి వ్యాధి విషమించి, ఐదవ రోజుకల్లా రోగి మరణిస్తాడట

పడవ ప్రమాదంలో 12 మంది మరణం

దన్నాడ్, అక్టోబరు 18

దామోదర్ నదిలో ఒక పడవ ఈత స్నానాలు చేయబోయిన తుపానులో చిక్కుకొని మునిగిపోయిన కారణంగా 12 మంది నీటమునిగి మరణించారు.

ఆ పడవలో మొత్తం 35 మంది ప్రయాణీకులున్నారు. మరణించిన వారి శవాలన్ని దొరకాయి.

23 మంది ప్రయాణీకులు ఎలాగో ఒక లాగున తడుకొని ఎట్లో బ్రతికి బయటపడ్డారు.

అమెరికాచే 32 వ ఉపగ్రహం ప్రయోగం

కాలిఫోర్నియా, అక్టోబరు 14

అమెరికా నిన్న మరో కొత్త ఉపగ్రహాన్ని మరో కొత్త ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించింది.

ఇంతవరకు అమెరికాచే 32 ఉపగ్రహాలు ప్రయోగించ బడాయి

ఇందులో 186 కిలో గ్రాముల బరువుల పేటికను ఉంచి ప్రయోగించారు.

4 రోజులలో అలాస్కాలో యీ పేటిక ఉపగ్రహంనుంచి విడిపోతుంది ధానిని హవాయ్ ఆర్చిపెలాగోలో తిరిగి స్వాధీనం చేసుకోవానికి ప్రయత్నం జరుగుతుంది.

బెంగుళూరు జిల్లా కాంగ్రెసు రద్దు

బెంగుళూరు, అక్టోబరు 14

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప బెంగుళూరు జిల్లా (గ్రామీణ) కాంగ్రెస్ కమిటిని రద్దు చేశారు జిల్లా కాంగ్రెస్ కమిటీని రద్దు చేసేందుకు ముందు, అధిష్ఠానవర్గంతో సంప్రదించియే శ్రీ నిజలింగప్ప యీ చర్య గైకొన్నారు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంపై ప్రతిపక్షీయులు అ మధ్యకొన్ని అరోపణలు చేయగా, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనాగప్ప ఎ.ఐ.సి.సి నుంచి వచ్చిన ఒక పరిశీలకుని సమక్షంలో ఆ అరోపణలు జనరల్ బాడీ సమావేశంలో చర్చించారు.

జిల్లా కాంగ్రెస్‌కు శ్రీనిజలింగప్ప తాత్కాలిక కమిటిని నియమించారు. దానికి శ్రీ పి వి. నరసింహారెడ్డి అధ్యక్షులు

దక్షిణాఫ్రికా మంత్రి ఎరిక్లో దుష్టిబొమ్మ దహనం

జోహాన్సుబర్గ్, అక్టోబర్ 14

దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి ఎరిక్ దిష్టిబొమ్మను అఫ్రికా వికర్ణ జాతుల సమాజ్య వాదు నిన్న ఇక్కడ పురచుందిరం వద్ద తగులబెట్టారు

ఈ సంఘటనలో పోలీసులు ఏ విధమైన జోక్యం కలిగించుకోనందువ అరెస్టులేమీ జరుగలేదు.

Printed by K. R. Pattabiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastri.

చిత్రభూమి

సెన్సార్‌లో అస్తవ్యస్త స్థితి తొలగింపు

కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబరు 14

సెన్సార్ నిబంధనలలో కొన్ని తీవ్ర నియమాలను తగ్గించి, అనవ్యస్థ స్థితిని తొలగించటానికి ప్రయత్నించ గలమని కేంద్ర సమాచార మంత్రి శ్రీ కేస్కర్ తెలిపారు

బొంబాయిలో జరగబోతున్న నిర్మాతలు ఇచ్చిన విందు సందర్భంలో సెన్సారు నిబంధనలపై చర్చలు జరిగిన అనంతరం మంత్రి పైవిధంగా వ్యాఖ్యానించారు

జెమినీ చిత్రంలో పృథ్వీరాజ్ కపూర్

జెమినీవారు నిర్మించదమన్న కొత్త చిత్రంలో పృథ్వీ రాజ్‌కపూర్, వైజయంతిమాల రాజేంద్రకుమార్‌లు నటిస్తారు. ఈ చిత్రానికి శంకర్-జైకిషన్‌లు సంగీతం కూరుస్తున్నారు

వీరుణుల నిరేశక్ నిర్మాత రామానంద్‌సాగర్ దర్శకత్వం వహిస్తారు.

హాన్‌జీత్ చిత్రంలో అశోక్ కుమార్

బొంబాయి అక్టోబర్ 14

బారాయణ్ ప్రొడక్షన్స్ వారి "హాన్‌జీత్" చిత్రంలో అశోక్ కుమార్ ప్రదీప్ బీనారాయ్‌లు ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు ఈ చిత్రానికి రాజేంద్రకృష్ణ సంగీతం సమకూరుస్తున్నారు సంభాషణలు: రమేష్ పంత్ వ్రాస్తున్నారు.

బాబీకి చౌదిమాన్ తీరలో విడుదల

బబ్లాజీ సహనీ, మీనాకుమారి నటించిన "బాబీకి చౌదిమాన్" చిత్రం త్వరలో విడుదల కానున్నది మధిర్ పాడ్కే సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని సదాశివ్ జి రావు నిర్మించారు.

"అతల్ జలేర్ ఆహ్వాన్"

నెరవేరని ప్రేమ, యిద్దరు ప్రేమికులు విడిపోయిన వారిని తిరిగి కలపడం, వాళ్ళ మువలితనంలో మళ్ళీ కలుసుకొన్నప్పుడు పైకి మాటాడకపోయినా లోపల దాగిలో కలిగే భావ వైరుధ్యాలూ యివన్నీ చిత్రిస్తూ నిర్మాత శ్రీ అర్. డి బన్సల్ ప్రసుతం "అతల్ జలేర్ ఆహ్వాన్" అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి శ్రీ అజయ్‌కార్ దర్శకత్వం వహిస్తున్నారు ముసలి ప్రేమికుల పాత్రలను చూపి బిశ్వాస్ ఛాయాదేవి నిర్వహిస్తున్నప్పుడు దర్శకుడు కార్ స్టూడియోలో కొన్ని సన్నివేశాలు మాత్రమే చేశారు హూబంగులో పాల్గొన్న ప్రముఖ కళాకారులు ప్రేమిత్రిభట్టర్జి టండాబర్మన్ రంజన బెనర్జి, జహాజరాయ్ భానూబెనర్జి మొదలైనవారూ ప్రతిభ బోస్ వ్రాసిన కథపేరుతోనే - దాన్నాధారంగా తీసుకు నిర్మించబడే యీ చిత్రానికి నృపేంద్ర కృష్ణ చటర్జి సినేరియో వ్రాశారు

"పద డీము దుకు" శరవేగంగా షూటింగ్

జాగృతి చిత్ర వారి పదండి ముందుకు షూటింగ్ హైదరాబాదులోని శ్రీ సారధి స్టూడియోస్‌లో శరవేగంగా సాగిపోతున్నది. ఇప్పటికి ఎనిమిది రీళ్ళు పూర్తయ్యాయి అనుకొన్న ప్రకారం డిసెంబర్ 15 నాటికల్లా షూటింగ్ పూర్తి చేసి దివాళికి దినోత్సవ సందర్భంలో చిత్రాన్ని విడుదల చేయగలమని నిర్మాతలు అశిస్తున్నారు జగయ్య జమున జి వరలక్ష్మి గుమ్మడి రమణారెడ్డి మొదలగువారు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ మధుసూదనరావు దర్శకత్వం వహిస్తున్నారు.

విడుదలకు సిద్ధంగా ఉన్న "పెళికాని పిలల"

హైదరాబాద్ మూవీస్ వారి మూవ, రవ భరిత చిత్రం "పెళికాని పిల్లలు" ఐనూరా అక్టోబర్ 27వ తేదీనాడు విడుదల కావచ్చునని తెలుస్తున్నది మూడు నెలల్లో నిర్మాణం పూర్తయిన మొదటి చిత్రం ఇదే అనన్నటికి అంత శీఘ్రగతిని నిర్మాణం పూర్తపటం ఒక విశేషం ఈ చిత్రంలో ఉన్నత విద్యావంతులైంది తగిన వరుళు దొరకని కన్నులుగా జమున. మార్కండేయ, పద్మిని ప్రియదర్శిని పార్వతి కృష్ణమూర్తి వరుసలుగా జగ్గయ్య హనుమాన్ చలం, రామకృష్ణ పద్మనాభం నటిస్తున్నారు పిరుశాక గుమ్మడి కాంతారావు, హేమలత, రాజశ్రీ ధ్వన్యనుకరణకు ప్రసిద్ధి చెందిన పేకపాత్రధారి పేరళ పేలు మాడప్ కూడా నటిస్తున్నారు దర్శకత్వం పి. ఎస్ రావు సంగీతం పేలు

సాధీవారి కొత్తచిత్రంలో రామారావు, సావిత్రి

"పెళికాని పిలలు" కాక పారధీ స్టూడియోస్‌లో ఇప్పుడు తయారవుతున్న చిత్రాలన్నీ కూడా మనారు మూడు నెలల కాలంలో పూర్తి అవుతున్నాయి జాగృతి చిత్ర వారి "పదండి ముందుకు" కూడా మూడు నెలలోనే పూర్తి కానున్నది సారధి వారు తమ తర్వాత చిత్రాన్ని (అంకా పేరు పెటలేదు) నాడా డిసెంబర్ మధ్యలో ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేయాలని నిశ్చయించారు. పేవర్‌ఫర్క్ పూర్తయిన ఈ కొత్త చిత్రంలో సారధివారి పాంకేతిక బృందంతో పాటు ఎన్టి రామారావు, సావిత్రి గిరిజ, రేలంగి, కన్నాంబ, ఎస్ వి. రంగారావు తదితరులు పాల్గొంటున్నారు.

కలకిత్తా చలనచిత్ర రంగం

కారాకంకర్ బెనర్జి వ్రాసిన కథ నాదురంగా తీసుకుని ప్రదమంగా అభిజాత్రిక్ నిర్మించదలచుకున్న 'అభిజన్' అనే చిత్రానికి సత్యజిత్ రాయ్‌పని పేరియా వ్రాశారు.

అభిజాత్రిక్ అనే మారుపేరుతో ఒక యువక దర్శక బృందం యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తుంది ఒక గొరవనీయమైన కుటుంబంలోంచి వచ్చిన ఒక మోటారు డ్రైవరును గురించి ఉంటుంది కథ

నాయకుని పాత్ర శ్రీ సౌమిత్ బెనర్జి నాయకి పాత్ర ఒక నూతన తారతో వహిస్తారు ఈ నెల మధ్యలో చిత్రానికి మాటింగ్ ప్రారంభమౌతుంది

కటాంగాపై కాంగో పోలీస్ చర్య

ప్రారంభం కానున్నదని మంత్రి ఇలియో ప్రకటన

లియోపాల్డ్‌విల్లి అక్టోబరు 14

ఎలిజబెత్‌విల్‌లో కటాంగా సమితి దళాలమధ్య యుద్ధ విరమణకోసం జరుగుతున్న సంప్రదింపులతో కాంగో కేంద్ర ప్రభుత్వానికి నిమిత్తం లేదని, ఆ ఒప్పందం ఏ విధంగానూ తమను బంధించదని నేడు కాంగో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

కటాంగా ప్రత్యేకతను తనకు కోరిన మార్గంలో అంతముందించటానికి, నేటికి కేంద్ర ప్రభుత్వం దృఢనిశ్చయంతోనే ఉన్నదని కాంగో సమాచార మంత్రి శ్రీ జోసఫ్ ఇలియో అన్నారు.

అయితే కటాంగాలో కేంద్ర ప్రభుత్వం చర్య కేవలం పోలీసు చర్య, మాత్రమే కాగలదని, కాంగోలోని సమితిపారశాఖనిర్వాహకుడు మహ్మద్ లియారి మాటించినటు దీనివల్ల అంతర్యుద్ధం ఏదీరాదని అన్నారు

కటాంగా అధ్యక్షుడు శ్రీ పోంబేతో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నదనీ అయితే కటాంగాలోని విదేశీ రాయబార కార్యాలయంలో అయననుకాని లేక అయన రాయబారులను కాని కలుసుకొని సంప్రదిస్తాడని అన్నారు.

చండిమర్, అక్టోబరు 14

పంజాబీసుబా ఉద్యమం కాలంలో అరెస్టయిన పంజాబీ స్వతంత్రపార్టీ నాయకుడు ఉదంసింగ్ కాంగ్రా విల్లా దర్శకాల జైలునుంచి మొన్న విడుదలయ్యాడు.

'అన్వేషణ' కొత్త పత్రిక

తెలుగు వారికి మంచి పత్రికలు లేవనే అభిప్రాయం ఒకటి నిజానికి ప్రచారంలో ఉన్నది మంచి పత్రికలు నెలవారీగా వారపత్రికలు ప్రకటించే వారని లేరని కొందరంటున్నారు ఈ రెండూ సత్యాలుగానే కనిపిస్తాయి అనుభవంమీదచూస్తే పామరులను లను దృష్టిలో ఉంచుకొని నిడిపి పత్రికలకు గల వలుకుబడి చూస్తే విజలోకం కోసం పత్రిక పెట్టడం సాహసమే అనిపిస్తున్నది

అయితే కొన్ని వాదాలకూ వివాదాలకూ మాత్రమే అవకాశమిచ్చే పత్రికలు దెబ్బతిన్న మాట వాస్తవం కొన్ని పత్రికలకు ప్రచారమిచ్చే వ్యక్తులు అ విరాలలో మాత్రమే విరివిగా ప్రకటిస్తున్నాయి అంతేకాని ఏ వర్గానికి కట్టుబడని మనావికి తృప్తినిచ్చే పత్రికలు తెలుగులో రావడంలేదనడంకంటే అని విలబడడం కష్టమని తుస్సుమనడం ఉచితం అయినా అటువంటి పత్రికల కోసం తపాతపా ఇటీవల అధికంగానే కనిపిస్తున్నది

అటువంటి సమయంలో విజయవాడనికి విందుగా శ్రీ పాలగుమ్మి పద్మరాజు సంపాదకత్వాన 'అన్వేషణ' పేరుతో త్రైమాసికపత్రిక వెలువడడం ముదావహం

శ్రీయుత దృష్యా పారవ్యతాన్ని, వర్ణించగల ప్రతిభావంతులిన శ్రీ పద్మరాజు తెలుగువారికి చిరపరిచితులు ఇతనిలవలి అయిన శతాధిక గ్రంథకర్త కాడు బృహత్కథా రచయిత కూడాకాడు అయినా అయిన రచనలు విజ్ఞులను పులకింపజేశాయి

విచక్షణుల వైజ్ఞానికదెన శ్రీ పద్మరాజు 'అన్వేషణ' ప్రథమసంచికకు అశంసించినంత అభినందనీయంగా అందించలేదని అనకతప్పదు

అయితే ప్రథమ సంచిక సంపాదకీయంలో మాటించినట్లు పత్రికా సుందరార్వేషణకు పత్రికాకృషిచేయగలదని విశ్వసించవచ్చు.

ఈ సంచికలో వైజ్ఞానిక, రాజకీయ సాహిత్యాంశాలపై విమర్శ వ్యాసాలున్నాయి ముచ్చటగా ఒకకథ ఒక వాటిక ఒక వ్యంగ్యరచన ఉన్నాయి పద్మరాజుగారి వీరయ్య మరణంపీఠ శ్రీ యం. వి శాస్త్రి వ్రాసిన అక్షిరంగంలో ప్రభుత్వ ప్రమేయంవారి మామూలు నిశిత దోరణులకు మెరుగులు దిదేటటి ఉన్నాయి

పద్మ సంచికనుండి 'అన్వేషణ' మరింత ఆకర్షణీయంగా వివయ భరితంగా వెలువడ గలదని ఆశిస్తున్నాము విద్యా వంతులూ, విజ్ఞులూ ఆదరిస్తేవదగ ఈ పత్రిక సంవత్సర చందా వాలుగు రూపాయలు.

—శిష

అమ్మకం పన్నుచటం సవరణ

వర్తకుల విరసన

నర్సరావుపేట అక్టోబర్ 14

నర్సరావుపేట పినుకొండ పత్తినవలి వ్యాపారస్థుల సభ యీనెల 8వ తేదిన నర్సరావుపేటలో వైశ్య హోటలులో స్థానిక వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ బత్తుల వెంకట పేరయ్య అధ్యక్షతను జరిగింది.

ఇటీవల సవరించబడిన పిల్సు టాక్సు చటంవలన వ్యాపారులకు తీరని అవమానం జరుగుతుందనీ దొంగలకు కాగుబోతులకు వహకం వున్న అప్పీలు చేసుకొనే హక్కు లేకుండా పోతున్నదని వ్యాపారస్తులు బహిరంగా విలచి యీ బిల్లును పునఃసంహరించుకొనేటట్లు పత్రికా వేయాలనీ, కోరుతూ సభలో శ్రీయుతులు కొత్తూరి వెంకటేశ్వర్లు (మున్సిపల్ కౌన్సిలర్) పొటి మూర్తి ఆంజనేయులు (కార్యదర్శి నర్సరావుపేట వాణిజ్య మండలి) బి లక్ష్మీకాంతారావు మండవ బలరామకృష్ణ మూర్తి, పి అదినారాయణ మట్టా సత్యనారాయణ (పత్తినవల్లి) పునఃసంపించారు.

తరువాత యీ కింది తీర్మానములు ఆమోదించారు. వివరితంగా దరలు పెరిగినందున చిన్న వ్యాపారస్తులు 25 వేల రూపాయల వరకు అమ్మకం పన్ను చెలించవసవరం లేకుండునట్లు మినహాయింపూ చట్టం సవరించాలి

వర్తిస్తుతం పెంటల్ ఎక్సైజు పన్ను విధించే సరుకులను అమ్మకం పన్ను నుండి మినహాయించాలి

పేల్సుటాక్సు అపీలర్ల నిరయాలపై డిపార్టుమెంటు అప్పీలుతో పాటుగా న్యాయ స్థానములద్వారా కూడా అప్పీలు చేసుకొనుటకు వీలు కలిగిస్తూ చటమును సవరించాలి

గోనె సంచులమీద సింగిల్ పాయింటు టాక్సు మాత్రమే విధించాలి

రానున్న ఎన్నికలలో వ్యాపారాను భవము కలిగిన వారిని అధిక సంఖ్యలో శాసనసభకు గెలిపించాలని వారి విజయానికి కృషి చేయాలని కోరుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

శ్రీ పొట్టిమూర్తి ఆంజనేయులు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

వెల్వాడం పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, అక్టోబర్ 18

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా వెల్వాడం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ లక్కిరెడ్డి కృష్ణారెడ్డిని, అక్టోబరు 26 వ తేదినుంచి అరు వదవి నుంచి తొలగించడానికి స్థానిక పరిపాలనశాఖ డైరెక్టరు ఉత్తర్వు జేశారు

పశ్చిమ సమోవా సంపూర్ణ స్వాతంత్ర్యం

జనవరి 1 నుండి అమలు

న్యూయార్క్ అక్టోబరు 14

పశ్చిమ సమోవాపై సమితి ధర్మకర్తృత్వాన్ని అంతమొందించాలని సర్వ సమితిని సభకు శిఫారసు చేస్తూ సమితి ధర్మకర్తృత్వమండలి నిన్న తీర్మానించింది ఇది జనవరి 1 తేదినుండి అమలులోకి రావాలని కూడా అభిప్రాయం మూదించింది

ఈ తీర్మానాన్ని ఇండియా పాకిస్తాన్ మొదలగు 21 రాజ్యాలు కలిసి ప్రతిపాదించాయి

లావోస్‌లో జాతీయ ప్రభుత్వం

ప్రకటనలో ధృవీకరణ

వియంటైన్ అక్టోబరు 14

లావోస్‌లో ప్రస్తు పాలన పౌరాణ్ శౌమా అధినేతత్వమున జాతీయ మిశ్రమ ప్రభుత్వం ఏర్పడనున్నదని. రాజు సావంగ్ వితానా త్వరలోనే ముగ్గురు రాకుమారులను ఆహ్వానించ నున్నాడని ప్రభుత్వప్రకటన వెలువడింది

పౌరాణ్ శౌమా దేశభక్తిని నిజాయితీని ఆ ప్రభుత్వ ప్రకటనలో తెలిపారుగా మళ్ళీ ప్రశంసించారు

క్యూబాలో భారత రాయబారి

న్యూఢిల్లీ అక్టోబరు 18

మెక్సికోలో భారత రాయబారి శ్రీ పురుషోత్తం లాల్ ధంధారీ క్యూబాకు కూడా రాయబారిగా నియమితులయ్యారు అయన నివాసం మెక్సికో నగరంలోనే వుంటుంది.

ఉపముఖ మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి అక్టోబరు 19 వ తేదిన సా 5.00 గంటలకు వారులో బెలుదేరి, హైదరాబాదు జిల్లా అద్దులు గ్రామం వెళ్ళారు. అదేరోజు రాత్రికి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

9వ ఉగ్రజయవారం
నవకతస్వారి
హాండోలా
దేవానంద్ – నందా
దేవానంద్ – సాధనా
లలితాపవార్, లీలాచిట్నీస్
నిర్మాత: దేవానంద్
దర్శకత్వం: అమరజీత్
సంగీతం: జైదేవ్
పాటలు: సాహిర్
లిబర్టీ ★ ప్రకాశ్
హైదరాబాద్ మంగళ్‌హాట్
అజంతా–సికిందరాబాద్
ఆటల సమయాలు
3-15, 6-15, 9-15
–బాలాజీ సర్వీస్ లిమిటెడ్–

సైబా వారిచే తయారు చేయబడిన
ద్రవ రూపంలో ఉండే సంబారాలు
గృహిణులకు వరప్రసాదములు
* ఈ సంబారాలు సహజసిద్ధంగా ఉంటాయి
* మంచి సువాసనను కలిగి ఉంటాయి
* ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడుతాయి
* నాణ్యత ఎప్పుడూ ఒకే విధంగా ఉంటుంది
* పురుగులు పట్టి పాడవవు
* సులభంగా వాడవచ్చును
* ఖరీదు తక్కువ
సైబా ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్
82, శివాజీపార్క్, బొంబాయి-28
ద్రవరూపంలో సంబారాలను తయారుచేసే వారు వీరొక్కరే
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
డ్రై ఐస్ డిపో 538 సుల్తాన్‌బజార్, హైదరాబాద్,
సికిందరాబాద్‌కు రాకెట్లు ధనలక్ష్మి అండ్‌కో
హమ్మత్ గంజ్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ఆఖరు 3 రోజులు
శ్రీ ప్రొడక్షన్స్‌వారి
* శాంతి నివాసం *
(సరికొత్త కాపీ)
నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, కృష్ణకుమారి
అలంకార్–సికిందరాబాద్
ఆటల సమయాలు: 2-15, 6-00, 9-30
–రాజశ్రీ రిలీజ్–

4వ సంయుక్తవారం!



ప్యాలెస్ రాజేశ్వర్ రామా
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
ఆటల సమయాలు, 8-00, 6-30, 9-30